ప్రజాశక్తి

గురువారం 27 జులై 2023 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

అంతా అస్తవ్యస్తం

- ఎపి, తెలంగాణా మధ్య రాకపోకలు బంద్
- వాగుల పైనుండి ప్రవహిస్తున్న నీరు
- నీట మునిగిన పొలాలు
- ఇళ్లలోకి నీరు
- కూలిన వృక్షాలు
- బ్యారేజి వద్ద 80 వేల క్యూసెక్కుల వరద

ప్రజాశక్తి - యంత్రాంగం

ఎడతెరపిలేని భారీ వర్షాలతో బుధవారం కూడా ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో ప్రజాజీవనానికి అంతరాయం కలిగింది. జనజీవనం స్తంభించింది. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పల్లపు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇళ్లలోకి వర్షం నీరు చేరింది. విస్తారంగా కురుస్తున్న భారీ వర్షాలకు పలుచోట్ల పంట పొలాలు ముంపునకు గురయ్యాయి. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వైరా, కట్టెలేరు, మునేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామ మండలం కూడలి పల్లెంపల్లి నుండి మధిర మండలం చిలుకూరు వద్ద కట్టలేరు పొంగి ప్రవహిస్తోంది. దీంతో ఆంధ్రప్రదేశ్, తెలంగాణా రాష్ట్రాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. నందిగామ, వీరులపాడు మండలాలకూ రాకపోకలు నిలిచిపోయాయి.

పెదన మండలం కవిపురంలో చెరువును తలపిస్తున్న పంటపొలాలు

నందిగామ మండలం దాములూరు – వీరులపాడు మండలం పల్లంపల్లి గ్రామాల మధ్య ఉన కాజ్‌వేపై వైరా నది, కట్టలేరు వాగులు ఉధతంగా ప్రవహిస్తున్నాయి. కీసర వద్ద మునేరు నుండి కృష్ణానదిలో సుమారు 78 వేల క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. కృష్ణానది ఎగువ ప్రాంతాల నుంచి విజయవాడ ప్రకాశం బ్యారేజికి వరద నీరు వచ్చి చేరుతోంది. జగ్గయ్యపేట – వైరా రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. తిరువూరు మండలంలో వాగులు పొంగి పొర్లుతున్నాయి. తిరువూరు మండలం చౌటపల్లి– జికొత్తూరు గ్రామాల మధ్య ఉన్న ఎదుళ్ళవాగు, అక్కపాలెంవాగు వంతెలపై వరద నీరు ప్రవహిస్తోంది. గంపలగూడెం వద్ద కట్టలేరు వంతెన మళ్లీ మునిగింది. వేసిన తాత్కాలిక రహదారి పూర్తిగా ధ్వంసమయ్యే పరిస్థితి ఏర్పడింది. దీంతో సుమారు 20 గ్రామాల ప్రజల రాకపోకలు నిలిచిపోయాయి. మునేరు వరదతో లింగాల బ్రిడ్జిపై రాకపోకలు నిలిచిపోయాయి. అన్ని ప్రాంతాల్లో చెరువులు నిండుకున్నాయి. చెవిటికల్లు వద్ద లక్ష్మయ్య వాగు పొంగి రోడ్డుపై ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. వత్సవాయి– కొత్త వేమవరం రహదారిలో పోలంపల్లి చప్టా వద్ద రోడ్డుపై నుండి నీరు ఉదతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. పలుచోట్ల జగనన్న కాలనీలో నీట మునిగాయి. మైలవరంలోని సూరిబాబు పేట, బాలయోగి నగర్ వద్ద ఉన్న చప్టా పై వరద నీరు ఉదతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి.

ఇంద్రకీలాద్రి ఘాట్‌లో పడిన రాళ్లు

బెంజిసర్కిల్ వద్ద బందరురోడ్డులో నీరు

భానునగర్‌లో పర్యటిస్తున్న బాబూరావు

బ్యారేజ్ ఎగువన కీసర వద్ద కృష్ణమ్మ వరద ఉధృతి

బ్యారేజ్ దిగువన కృష్ణమ్మ వరద ఉధృతి

విజయవాడ నగరంలోని రాజీవ్‌నగర్, కండ్రిక ,ఎల్.బి.ఎస్.నగర్, భాను నగర్ తదితర ప్రాంతాల్లో పలుచోట్ల ఇళ్లల్లోకి నీరు ప్రవేశించాయి. బీసెంట్ రోడ్డు ,గవర్నర్ పేటతో సహా ప్రధానమైన రోడ్లన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో ప్రజల తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. ముంపునకు గురైన భాను నగర్ తదితర ప్రాంతాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్. బాబురావు తదితరులు పర్యటించి బాధితులను పరామర్శించారు. ప్రకాశం బ్యారేజి ఇన్‌ఫ్లో 80 వేల క్యూసెక్కులుగా ఉంది. దీంతో 40 గేట్లను రెండు అడుగులు, మరో 30 గేట్లను అడుగు మేర ఎత్తి నీటిని దిడువకు విడుదల చేస్తున్నారు. ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డులో మంగళవారం రాత్రి చిన్న చిన్న కొండరాళ్లు పడ్డాయి. దీంతో ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఘాట్ రోడ్డును మూసివేశారు. గుడ్లవల్లేరు మండలం కవుతరం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో భారీ వక్షం రోడ్డుపైకి వరగడంతో ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. గుడివాడ నుంచి మచిలీపట్నం వెళ్తున్న ఓ కళాశాల బస్సు డ్రైవర్ ఒరిగిన వక్షాన్ని గమనించకుండా డ్రైవ్ చేయడంతో బస్సు పంట బోదులోకి దూసుకెళ్లి నిలిచిపోయింది. బస్సులో ఉన్న సుమారు 50 మంది విద్యార్థులు అత్యవసర ద్వారం ద్వారా ప్రమాదం నుండి బయటపడ్డారు. హంసలదీవి సాగర తీరం బీచ్ గేట్లను మూసివేశారు. వర్షబాధితుల సహాయార్థం బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు (మిగతా 6లో)

(మరికొన్ని వివరాలు లోపలి పేజీల్లో)

అసైన్డ్ భూముల గుర్తింపు : మంత్రి రోజా

ప్రజాశక్తి-గుడివాడ

అసైన్డ్ భూముల కమిటీలను ఏర్పాటు చేసి నాలుగు నియోజకవర్గాల్లో 577 అసైన్డ భూములను గుర్తించామని కృష్ణాజిల్లా ఇన్చార్జి మంత్రి ఆర్.కె రోజా అన్నారు. బుధవారం స్థానిక ఐఎంఎ హాల్ ఎదురుగా గల ఘంటాశాల గ్యాడ్ పంక్షన్ హాలులో గుడివాడ నియోజవర్గ స్థాయి అభివద్ధి సమీక్ష సమావేశాన్ని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ రాజాబాబు శాఖల వారి అభివృద్ధి పనుల నివేదక వివరించారు. ఈ కార్యక్రమంలో మచిలీపట్నం, అవనిగడ్డ, పామర్రు ఎంఎల్‌ఎలు పేర్ని నాని, సింహాద్రి రమేష్‌బాబు, కైలే అనిల్‌కుమార్ పాల్గొని అధికారులను పలు (మిగతా 6లో)

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌చార్జి మంత్రి రోజా



ఇల్లు, ఆస్పత్రి

బందరులో మహిళా డాక్టర్ హత్య

వార్త మెయిన్‌లో

పారదర్శకంగా ఓటర్ల జాబితా పరిశీలన

ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 21వ తేదీ నుండి నిర్వహిస్తున్న ఇంటింటి ఓటర్ల జాబితా పరిశీలన పక్కగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఎస్. ఢిల్లీరావు అన్నారు. స్థానిక కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం ఓటర్ల జాబితా పరిశీలనపై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ఢిల్లీ రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల జాబితా పరిశీలనలో తమ దష్టికి తీసుకువచ్చిన (మిగతా 6లో)

వివిధ రాజకీయపక్షాల నేతలతో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

ఉద్యోగులు సమిష్టిగా విధులు నిర్వహించాలి

ఎంప్లాయిూస్ అసోసియేషన్ హాలు ప్రారంభోత్సవంలో మేయర్ రాయన భాగ్యలక్ష్మీ

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యోగులు సమిష్టిగా పని చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మీ అన్నారు. విఎంసి ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మునిసిపల్ కార్పొరేషన్ మినిస్ట్రీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ హాలును నగర కమిషనర్ స్వప్నిల్ దినకర్‌పుండ్కర్, డిప్యూటీ మేయర్ బెల్లందుర్గతో కలిసి నగర మేయర్ బుధవారం ప్రారంబించారు. ఈ కార్యక్రమానికి మేనేజర్ బి శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మేయర్ రాయన భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఉద్యోగుల ఇబ్బందులు, వారి సమస్యలపై చర్చించుకోవడానికి అసోసియేషన్ హాలు లేకపోవడం, దానిపై మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ సభ్యులు తన దష్టికి తీసుకువచ్చిన దరిమిలా అధికారులతో చర్చించి అతి తక్కువ సమయంలో అసోసియేషన్ కార్యాలయం ఏర్పాటు చేయుట జరిగిందని అన్నారు. ఉద్యోగులు అందరు సమిష్టి కషితో సేవా దక్పథంతో ప్రజలకు సేవలు అందించాలని మరియు నగరం మెరుగైన ర్యాంకు సాదించునట్లుగా చూడాలని అన్నారు. కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ఉద్యోగులకు అవసరమైన వసతులు కల్పించుటలో మరియు సమస్యల పరిష్కారం కోసం తన వంతు కషి చేస్తానని అన్నారు. మీరందరూ బాధ్యత తమ యొక్క విధులను నిర్వహిస్తూ, ఇంకను మెరుగైన సేవలకు అందించి ప్రజలను సంతప్తి

ఎంప్లాయిూస్ అసోసియేషన్ హాలును ప్రారంబిస్తున్న మేయర్, పక్కన కమిషనర్

పరచాలని అన్నారు. మీకు ఏమైనా ఇబ్బందులు ఉన్నచో నా దష్టికి తీసుకురావచ్చునని తెలియజేసారు. మీ సౌకర్యం కొరకు ఏర్పాటు చేసిన ఈ అసోసియేషన్ హాలు ఉద్యోగులుసద్వినియోగం చేసుకొని సొంత ఇంటిలా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఎంప్లాయిూస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దార రాంబాబు, ప్రధాన కార్యదర్శి ఎస్.వి.ఎస్ చలం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎసిజి శ్యామల, ఎసి ప్రాజెక్ట్సు కె.వి. సత్యవతి , ఎస్ఇలు నరసింహ మూర్తి, కె. రామమోహనరావు,ఇఇ కె. నారాయణ మూర్తి, సెక్రటరీ కె. వసంత లక్ష్మి, మునిసిపల్ కార్పొరేషన్ మినిస్టీరియల్ అండ్ ఆల్ ఎంప్లాయిూస్ అసోసియేషన్ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు. అనంతరం అధికారులు, ఉద్యోగులు కలిసి కమిషనర్‌కు మెమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు.

అక్టోబర్ 7 నుండి 15 వరకు

ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : అగ్రగామి విద్యా సంస్థ ఆకాష్ బైజూస్ తమ 14వ ఎడిషన్ ఆకాష్ నేషనల్ టాలెంట్ హంట్ ఎగ్జామ్‌ను ప్రకటించింది. 9వ తరగతి నుంచి ఇంటర్ చదివే విద్యార్థులకు 100 శాతం వరకు ఉపకార వేతనాలను అందించే ఆకాష్ 2023 పరీక్షలను అక్టోబర్ 7 నుంచి 15వ తేదీ వరకు నిర్వహిస్తామని ఆకాష్ బైజూస్ డిప్యూటీ డైరెక్టర్ ఆర్వీఎస్ నారాయణమూర్తి తెలిపారు. ఆకాష్ 2023 పరీక్షా పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నగరంలోని ఆకాష్ బైజూస్ కార్యాలయంలో బుధవారం జరిగింది. ఈ సందర్భంగా నారాయణ మూర్తి మీడియాతో మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా ఉన్న విద్యార్థుల కోసం ఈ టాలెంట్ హంట్ పరీక్షను నిర్వహిస్తున్నామని అన్నారు. ఈ పరీక్ష ఆన్లైన్, ఆఫ్లైన్ రెండు పద్ధతుల్లో నిర్వహిస్తామని, దేశవ్యాప్తంగా ఉన్న 315 పైగా ఆకాష్ బైజూస్ కేంద్రాల్లో నిర్ణీత కాలవ్యవధిలో పరీక్ష జరుగుతుందని చెప్పారు. పరీక్షలో అత్యుత్తమ ర్యాంకులు సాధించిన అభ్యర్థులు నూరు శాతం వరకు స్కాలర్ షిప్ తో పాటు, టాప్ స్కోరర్లకు నగదు బహుమతులు సైతం లభిస్తాయని ప్రకటించారు. ఆన్లైన్ పరీక్ష ప్రారంభానికి మూడురోజుల ముందు, ఆఫ్లైన్ పరీక్షకు ఏడు రోజుల ముందు వరకూ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. ఆన్లైన్ పరీక్షకు ఎటువంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదనీ, ఆఫ్లైన్ పరీక్షకు రూ.100 చెల్లించాల్సి వుంటుందని తెలిపారు. అంతే 2023 పదో తరగతి ఫలితాలు నవంబర్ మూడో తేదీన, ఇంటర్మీడియట్ ఫలితాలు నవంబర్ ఎనిమిదో తేదీన విడుదలవుతాయని నారాయణ మూర్తి చెప్పారు.

పవన్ కళ్యాణ్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : రాష్ట్ర గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ నోరు అదుపులో పెట్టు కోకపోతే తగిన బుద్ధి చెప్పాల్సి వస్తుందని జనసేన పార్టీ ఉమ్మడి కష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు, వారాహి విజయ యాత్ర మీడియా కో - ఆర్డినేటర్ బొలియశెట్టి శ్రీకాంత్ హెచ్చరించారు. కొండపల్లిలోని జనసేన పార్టీ కార్యాలయంలో బుధవారం సమావేశం జరిగింది. పవన్‌ను ఉద్దేశించి మంత్రి జోగి చేసిన వివాదస్పద వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌ను పిచ్చికుక్క అని సంబోధించడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. పవన్‌ను ఉద్దేశించి మార్చడం, తార్చడం వంటి పదాలు ప్రయోగించడం మంత్రి జోగికి తగదన్నారు. సిఎం సభలో వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన మంత్రి జోగి పవన్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

మాట్లాడుతున్న బొలియశెట్టి శ్రీకాంత్

తహశీల్దార్ కార్యాలయం పరిశీలన

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని శాసన సభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు బుధవారం పరిశీలించారు. పై కప్పు నుంచి నీరు వచ్చిన ఘటనపై అధికారులను, కాంట్రాక్టర్‌ను వివరణ అడి గారు. యుద్ధప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్ రావు ఆదేశించారు. రోజు కురుస్తున్న వర్షాలకు పైకప్పు నుంచి నీరు రావడంతో ఇటీవల కార్యాలయానికి నిర్వహించిన మరమ్మత్తు పనులపై కాంట్రాక్టర్ ను ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు వివరణ కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఆర్డిఓ రవీంద్ర, ఏఈ ఫణి శ్రీనివాస్, రెవెన్యూ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న జగన్‌మోహన్‌రావు

మెరిట్ విద్యార్థి నాగ ముఖేష్‌కు ఆర్థిక సాయం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : ప్రతిభ గల పేద విద్యార్థులకు ఉన్నత విద్య కోసం ఆకాంక్ష ఫౌండేషన్ తగు విధంగా ప్రోత్సాహం అందించి సహకరిస్తుందని ఫౌండేషన్ సభ్యులు దావులూరి జగదీష్ అన్నారు. సింగ్‌నగర్‌లోని సంస్థ కార్యాలయంలో వైద్య విద్యను అభ్యసించాలనుకునే పేద విద్యార్థికి బుధవారం రూ.50వేల తక్షణం ఆర్థిక సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలోని శ్రీనివాస గ్రావిటీ జూనియర్ కళాశాలకు చెందిన నీలం నాగ ముఖేష్ బైపిసి సీనియర్ ఇంటర్‌లో 440 మార్కులకుగాను 414 మార్కులు సాధించాడని తెలిపారు. అయితే వైద్య విద్య సీటు కోసం నీట్ కోచింగ్ తీసుకోవడానికి రు. లక్ష రూపాయలు ఆర్థిక సహకారం అందించడానికి తమ ఫౌండేషన్ ముందుకు వచ్చిందని తెలిపారు. ఇందులో భాగంగా నీట్ శిక్షణలో ప్రముఖ కోచింగ్ సంస్థ అయిన అన్ అకాడమి సంస్థకు కోచింగ్ నిమిత్తం రు. 50వేలు మొదటి విడతగా అందించినట్లు తెలిపారు. నాగ ముఖేష్‌కు డాక్టర్ కావాలనే ఆకాంక్ష ఉందని తప్పకుండా వైద్య విద్యలో సీటు సాధించడంతో పాటు చక్కగా రాణిస్తారని అన్నారుఏ. ప్రతిభ ఉన్న పేద విద్యార్థులకు ఆకాంక్ష ఫౌండేషన్ ఎల్లప్పుడూ సహకారం అందించడానికి ముందు ఉంటుందని తెలిపారు.

నూతన సాంకేతిక పరిజ్ఞానం అవసరం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నూతన సాంకేతిక పరిజ్ఞానం సామాజిక వికాసానికి ఉపయోగపడాలని పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కార్యదర్శి పి. లక్ష్మణస్వామి అన్నారు. ఆ కళాశాల ఈ.సీ.ఈ విభాగం ఆధ్వర్యంలో ఐ.ఈ.టి.ఈ. సంస్థ సౌజన్యంతో కంప్యూటింగ్ మోడల్స్ అండ్ ఇట్స్ అప్లికేషన్స్ అనే అంశంపై బుధవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఎస్.సి. విభాగం, ఎన్.ఐ.టి. పాట్నాకు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బీ బాలాజీ పాల్గొని, మాట్లాడుతూ కంప్యూటింగ్ యొక్క విశిష్టత వాటి ఉపయోగాలు గురించి వివరించారు.

ఆర్‌కె కుటుంబానికి వి.శ్రీనివాసరావు పరామర్శ

ప్రజాశక్తి - విజయవాడ : ఇటీవల మరణించిన సిపిఎం నగర నాయకులు ఆర్.కోటేశ్వరరావు కుటుంబాన్ని పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు బుధవారం పరామర్శించారు. నగరంలోని దుర్గాపురం రజక వీధిలోని కోటేశ్వరరావు ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారికి ధైర్యం చెప్పారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి డివి.కష్ణ, 27 డివిజన్ శాఖ కార్యదర్శి మల్లంపల్లి శివ, నాయకులు మైలవరపు బాలాజీ, ఎం.పరశురామయ్య, సిహెచ్.సాంబశివరావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరావు కుమారుడు నాగమల్లేశ్వరరావు, కుమార్తెలు నాగమణి, సామ్రాజ్యం పాల్గొన్నారు.

ఆర్.కోటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, డివి.కృష్ణ

అన్నదానానికి సహకారం

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం: కొండపల్లి పట్టణంలోని 8వ వార్డులోని హజరత్ ఇమామె హుస్సేన్ కర్బల మొహర్రం ఉత్సవాల్లో భాగంగా హజరత్ జల్ జలే సాహెబ్ పంజా పీర్ల పండుగ శుభ సందర్భంగా ఈ నెల 27న అన్న సమారాధన జరగనున్నది. అన్నదాన సమారాధనకై జనసేన పార్టీ ఉమ్మడి కష్ణా జిల్లా ఉపాధ్యక్షుడు బొలియశెట్టి శ్రీకాంత్ సహకారం అందించారు. మొహర్రం ఉత్సవాల కమిటీ పెద్దలకు బుధవారం 250 కిలోల బియ్యం, 50 కిలోల కందిపప్పు, 15 కిలోల మంచి నూనె అందజేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ కులమతాలకు అతీతంగా ఈ ఉత్సవాల్లో పాల్గొనడం శుభపరిణామమన్నారు.

పీర్ల పండుగలో జనసేన నాయకులు

నివాళులర్పిస్తున్న లక్ష్మీ కుమారి తదితరులు

మాజీ ఉప ముఖ్యమంత్రి కోనేరు రంగారావు జయంతి

ప్రజాశక్తి -తిరువూరు : ఉమ్మడి అంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పనిచేసిన డాక్టర్ కోనేరు రంగారావు 88వ జయంతిని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తిరువూరు రాజీవ్ భవనంలో బుధవారం నిర్వహించారు. అయన చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పల్లెపాటి శ్రీనివాసరావు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బొడ్డు ప్రకాశరావు, నాయకులు పిడపర్తి లక్ష్మీ కుమారి, గంజా కష్ణమోహన్, బుడుపుల రాము, శ్రీనివాసరావు, కె.ఎల్.రావు పాల్గొన్నారు.

మంత్రి జోగి వ్యాఖ్యలు అర్థరహితం

ప్రజాశక్తి మైలవరం : మంత్రి పదవిని కాపాడుకోవడానికి జోగి రమేష్ అర్థరహిత వ్యాఖ్యలు చేస్తున్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వరరావు వ్యాఖ్యానించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా జోగి రమేష్ మాట్లాడుతున్నారని నోరు అదుపులో పెట్టుకోవాలని హితవు పలికారు. వివేకానంద రెడ్డి హత్యలో అసలు దోషులను శిక్షించాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. సజ్జల రామకష్ణారెడ్డి పసలేని ఆరోపణలు చేస్తూ విచక్షణా జ్ఞానం కోల్పోతున్నారని మండి పడ్డారు. బాబాయ్ హత్య కేసులో అబ్బాయిలే సూత్రధారులని ఆరోపించారు. వివేక హత్య కేసులో A2, A3 లు సీఎం జగన్, అవినాష్ రెడ్డిలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ప్రజాశక్తి - నందిగామ : లయన్స్ క్లబ్ నందిగామ నేత్ర వైద్యశాల అధ్యక్షులుగా పులిపాటి శ్రీనివాస్ కార్యదర్శిగా ఎర్రంరెడ్డి గాంధీ కోశాధికారిగా రామిరెడ్డి శ్రీధర్ నియమితులయ్యారు. బుధవారం నందిగామ పట్టణంలో వినాయక ఆలయంలో నందిగామ లయన్స్ క్లబ్ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చైర్మన్ డి.చిన్న కొండలరావు కార్యదర్శి కే.లక్ష్మీకాంత్, గోపు సుబ్రహ్మణ్యం, కాపా రవీంద్రనాథ్, పాల్గొన్నారు. ఈ హాస్పటల్ నిమిత్తం ఆనాడు పెద్ద మొత్తంలో చందా ఇచ్చిన చందోలు శివరామకష్ణ - రాగిణి నేత్ర వైద్యశాలగా నిర్మించడం జరిగింది. నందిగామ ప్రాంత వాసులందరికీ ఉచితంగా ఆపరేషన్లు చేసేలా లయన్స్ కృషి చేస్తున్నారు.

ఉచిత వైద్య శిబిరం

పెనుగంచిప్రోలు : స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ప్రభుత్వ హెూమియో వైద్యశాల, నందిగామ ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల అనిగండ్లపాడు. ఆయుర్వేద వైద్యశాల సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారులు డి.దుర్గా మల్లేశ్వరరావు బిహెచ్ఎంఎస్, వై.ప్రియదర్శిని బిఎఎంఎస్‌లచే వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ పెనుగంచిప్రోలు గ్రామపంచాయతీ పరిధిలో ప్రతినెల మూడవ బుధవారం ఈ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేస్తామని గ్రామ ప్రజలు ఈ వైద్య సహాయాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జి.శ్యాంబాబు మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు కాకాని పద్మ పాల్గొన్నారు.

వర్షాలతో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలి : కలెక్టర్

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జిల్లాలో గత కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారు లందరూ అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సంయుక్త కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్, డిఆర్వో ఎం. వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి వర్షాలు-తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జగనన్న సురక్ష, జగనన్నకు చెబుదాం తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా గత కొన్ని రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని, స్టాండర్డ్ ఆపరేషన్ ప్రొసీజర్ (ఎస్ఓపి)ప్రకారం కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకో వాలన్నారు. ఎక్కడ ఏ అవాంఛనీయ సంఘటన జరిగినా తక్షణమే స్పందించి తగిన జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎటువంటి ప్రాణ నష్టం జరగకుండా చూడాలన్నారు. మచిలీపట్నం, కంకిపాడు, పెడన తదితర ప్రాంతాల్లో కాలువలు పొంగి పొర్లుతున్నాయని వాన నీటిని ఎప్పటికప్పుడు యంత్రాలతో తొలగించి రాకపోకలకు ఇబ్బంది లేకుండా పర్యవేక్షించాలన్నారు. జల వనరుల శాఖ ఇంజనీర్లు సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ ఎప్పటికప్పుడు ఎక్కడికక్కడ ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ప్రస్తుతం ప్రకాశం బ్యారేజీ నుండి 50 వేల క్యూసెక్కుల నీటిని దిగువ ప్రాంతాలకు విడుదల చేశారని అది 1,20,000 క్యూసెక్కులకు పెరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందజేయాలన్నారు. అదనపు నీటిని విడుదల చేసే చేసే ముందుగా తెలియజేయాలని, నదులు వాగులు దాటే సమయంలో ఎక్కడ ఎలాంటి ప్రమాదాలు జరగకుండా హెచ్చరికలు జారీ చేయాలన్నారు.అలాగే లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. అవసరమైతే పునరావస కేంద్రాలను ఏర్పాటుచేసి వారికి కావలసిన మంచినీరు భోజనము వైద్య సహాయము ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో పాముకాటు విరుగుడు మందుతో సహా కావలసినన్ని మందులు సిద్ధంగా ఉంచుకొని ప్రజలకు సకాలంలో వైద్యం అందించాలన్నారు. ప్రజలకు మంచినీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది కలగరాదని మంచినీటి జలాశయాలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా పర్యవేక్షించాలని, ఒకవేళ విద్యుత్ సరఫరా నిలిచిపోయే పక్షంలో జనరేటర్ లను ప్రత్యామ్నాయంగా ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడైనా అవసరం అయితే ట్యాంకర్ల

ద్వారా మంచి నీటిని సరఫరా చేయాలన్నారు. ఎక్కడైనా విద్యుత్ స్తంభాలు వాలి పోయిన, పడిపోయిన వాటిని వెంటనే పునరుద్ధరించేందుకు వర్షపు నీరు ఉన్నచోట విద్యుత్ స్తంభాల వలన ఎలాంటి ప్రమాదాలు సంభవించకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. ఎవరికి ఎలాంటి ప్రాణ హాని జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలన్నారు. వర్షాల వలన కాలువలు పొంగి వంట నష్టం జరుగుతోందని వరి నారుమళ్ళు మునిగిపో తున్నాయని అలా జరగకుండా చర్యలు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఏ పంటలు ఎంత మేరకు మునిగాయో వాటి వివరాలు తెలపాలన్నారు. జిల్లాలోని రెవెన్యూ డివిజనల్ అధికారులు ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా నోడల్ అధికారులుగా వ్యవహరిస్తూ మండల తాసిల్దార్ నుండి ఎప్పటికప్పుడు సమాచారం తెప్పించుకొని ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతూ ప్రమాదాలు జరగకుండా పర్యవేక్షించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్‌లో మచిలీపట్నం, ఉయ్యూరు గుడివాడ ఆర్డీవోలు కిషోర్, విజయ్ కుమార్, పద్మావతి, జల వనరుల శాఖ ఎస్ .ఈ. టిఐహెచ్ ప్రసాద్, డిపిఓ నాగేశ్వర్ నాయక్,డిఎంహెచ్వో డాక్టర్ గీతా బాయ్, డ్వామా పిడి జివి సూర్యనారాయణ, జిల్లా వ్యవసాయ అధికారి పద్మావతి, విద్యుత్ శాఖ అధికారి భాస్కరరావు తదితర జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు ఎంపీడీవోలు తహసిల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పొలాల మునక : బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-చల్లపల్లి : జవాబుదారీ లేని పాలనతో జగన్మోహనరెడ్డి ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ విమర్శించారు. మండల పరిధిలోని మంగళాపురంలో ముంపు బారిన పడ్డ పొలాలను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరిగిన నష్టం ప్రకృతి వైపరీత్యం వల్ల జరిగిన నష్టం కాదని, మానవ వైపరీత్యం వల్ల జరిగిందన్నారు.. ప్రభుత్వ నిర్వాకం వల్ల రైతాంగం తీవ్రంగా నష్టపోతుందని, నష్టపోయిన రైతాగాన్ని పలుకరించే ధైర్యం కూడా మంత్రులకు, ప్రజాప్రతినిధులకు లేదని బుద్ధప్రసాద్ అన్నారు. మేజరు డ్రయిన్ అయిన గుండేరు మరమ్మతులకు నోచుకోక పోవడంతో కట్టలు తెగి వందలాది ఎకరాలు ముంపు బారిన పడ్డాయని, ఏ మురుగు కాల్వ చూసినా తూటు కాడ, గుర్రపు డెక్కతో నిండి పారుదల లేకపోవడంతో రైతు ఎకరానికి అయిదారు వేలు ఖర్చు చేసి నాట్లు వేసి తీవ్రంగా నష్టపోయారని అన్నారు. జరిగిన నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు.. ఈ పర్యటనలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షుడు నిడమానూరి దిలీప్ తదితరులు పాల్గొన్నారు

ఎంఎల్ఎ వంశీ అందించిన సాయాన్ని విద్యార్థులకు నాయకులు

పేద విద్యార్థులకు సాయం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసనసభ్యులు (ఎమ్మెల్యే) వల్లభనేని వంశీ లక్షలు సాయం చేయడం ద్వారా పేద విద్యార్థులకు అన్నగా వారి భవిష్యత్ కు బాటలు వేస్తున్నారని వైఎస్సార్సీపీ జిల్లా నాయకులు మేచినేని సత్యనారాయణ (బాబు) అన్నారు. గన్నవరం వైసీపీ కార్యాలయంలో బుధవారం 20 మంది పేద విద్యార్థు లకు ఫీజుల కింద ఎమ్మెల్యే వంశీ సొంత నిధులు రూ.4.99 లక్షలు ఇవ్వగా పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా డబ్బులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూ నిరాడంబరమైన రైతు కుటుంబం నుంచి వచ్చిన ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తన తల్లిదండ్రులు నేర్పిన పాఠాలకు ఎంతో విలువనిస్తారని, సమాజానికి సహకరించడం తన తండ్రి మార్గదర్శకత్వాన్ని అనుసరించి, అతను ప్రభుత్వ, ప్రైవేట్, ఇంజనీరింగ్ మరియు మెడికల్ కాలేజీలలోని పేద విద్యార్థులను ఉదారంగా ఆదరిస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాటక రంగ విభాగం డైరెక్టర్ నక్కా గాంధీ, బాపులపాడు ఎంపీపీ నగేష్, గన్నవరం ఉంగుటూరు బాపులపాడు మండ లాలకి చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా డిప్లొమా కూచిపూడి నృత్యం పరీక్షలు

ప్రజాశక్తి - మొవ్వ : డిప్లమో కూచిపూడి నత్యం పేపర్-2 పరీక్ష బుధవారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. కూచిపూడి శ్రీ సిద్ధేంద్రయోగి కళాపీఠంలో జరుగుతున్న పరీక్షలకు పరిశీలకులుగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ నూనె వెంకటయ్య పర్యవేక్షకులుగా పసుమర్తి హరినాథశాస్త్రి వ్యవహరించారు. ముఖ్య పరిశీలకులుగా సిద్ధేంద్ర యోగి కూచిపూడి కళాపీఠం ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి వ్యవహరించారు. ఇది ఇలా ఉండగా గురువారం నుంచి కూచిపూడి నత్యం సర్టిఫికెట్ డిప్లమో కోర్సులకు ప్రాయోగిక పరీక్షలు జరుగనున్నాయి. ఈ పరీక్షలు ఉదయం పది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతాయని ప్రిన్సిపాల్ డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి తెలిపారు.

ఉపాధ్యాయులకు శిక్షణ

ప్రజాశక్తి - మొవ్వ : మొవ్వ శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ హైస్కూల్లో మండల పరిషత్ అప్పర్ ప్రైమరీ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలలో ఇంగ్లీషు సబ్జెక్టుని బోధించే ఉపాధ్యాయులకు బుధవారం ఒకరోజు శిక్షణ తరగతులను నిర్వహించారు. ఈ తరగతులకు మొవ్వ, పామర్రు, గూడూరు మండలాల నుంచి 50 మందికి పైగా ఉపాధ్యాయులు హాజరైనారు. రిసోర్స్ పర్సన్‌గా గూడూరు మండలానికి చెందిన ఇంగ్లీష్ ఉపాధ్యాయురాలు అరుణజ్యోతి పలు సూచనలు చేశారు. ప్రతి విద్యార్థి ఆంగ్ల భాషపై పట్టు సాధించేందుకు ఉపాధ్యాయులు సులభ రీతిలో బోధించాలని సూచించారు. ఈ శిక్షణ తరగతులను స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ గా ఉన్న హెచ్ఎం సబ్బినేని సాంబశివరావు పర్యవేక్షించారు.

విజయలక్ష్మికి నాయకుల ఘన నివాళి

నివాళులర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పెదపారుపూడి : మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి సోమవారం తెల్లవారుజామున మృతి చెందిన విషయం పాఠకులకు విధితమే. ఆమె తనయుడు కాజా వెంకటలక్ష్మి ప్రసాద్ (మున్నా) అమెరికాలో ఉండటం వలన అంతిమక్రియలు బుధవారం జరిగాయి. టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య, గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, టిడిపి పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా బుధవారం విజయలక్ష్మి మృతదేహానికి పూల మాలలు వేసి, పార్టీ కండువానుకప్పి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి, ప్రధాన కార్యదర్శి మసిముక్కు రాంబాబు, పార్లమెంట్ నియోజకవర్గ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షులు కలపాల కిషోర్, పామర్రు నియోజకవర్గ బీసీ విభాగం కార్యదర్శి దానబోయిన వెంకటనారాయణ, మాజీ జెడ్పీటీసీ మూల్పూరి హరీష్, కొడాలి రాజా రామ్మోహన్, మహిళా నాయకురాలు నత్త వాణి, నాయకులు చిప్పాడి కిషోర్, నాగబోయిన గాంధీ, సూరపనేని వెంకట సత్యనారాయణ, చెరుకూరి విజయ్ కుమార్, కొల్లి రమణ బాబు, గోగం రామారావు, సజ్జ శివకుమార్, గుండపనేని శ్రీనివాసరావు, కూచిపూడి సుబ్బయ్య, దూళ జమ్మి బాబు, దగాని లెనిన్, అంతిమయాత్రలో పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడు సంతాపం : పార్టీ అభివద్ధి కోసం తన శక్తి వంచన లేకుండా కృషి చేసిన వ్యక్తి మాజీ ఎంపీపీ కాజా విజయలక్ష్మి అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్ల రామయ్య అన్నారు. మండల కేంద్రమైన పెదపారుపూడి కాజా విజయలక్ష్మి గృహంలో బుధవారం విలేకరులతో మాట్లాడుతూ ఆనాడు నందమూరి తారక రామారావు కాలం నుంచి కాజా విజయలక్ష్మి పార్టీలోనే ఉంటూ అనేక విధాలుగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారని అన్నారు. కాజా విజయలక్ష్మి ఆకాల మృతి విషయం తెలుసుకున్న టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయలక్ష్మి తనయుడు కాజా వెంకటలక్ష్మి ప్రసాద్‌కు ఫోన్లో తన ప్రగాఢ సానుభూతిని మృతుని కుటుంబానికి తెలిపారని వర్ల రామయ్య వివరించారు. మాజీ ఎంఎల్ఎ ఉప్పులేని కల్పన విజయలక్ష్మీ మృతికి సంతాపం తెలిపారు.

అగ్ని ప్రమాద బాధితులకు సాయం

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఇటీవల పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో అగ్ని ప్రమాదం సంభవించి కట్టు బట్టలతో మిగిలిన చెన్ను నాగేంద్రం కుటుంబానికి టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకట్రావు సహాయం అందజేశారు. బుధవారం ఆయన బాధిత కుటుంబ వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి అగ్ని ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి రావలసిన సహాయం అందేలా కషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం నాగేంద్రం కుటుంబ సభ్యులకు నగదు నూతన వస్త్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు యా సం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, చెన్ను గాంధీ, బండే రాఘవ, లుక్కా శ్రీనివాసరావు పాల్గొన్నారు

రైతులకు నష్టపరిహారం అందించాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : అల్పపీడన కారణంగా ఎడతెరిపి లేని వర్షాలకు ముంపుకు గురైన 3 వేల ఎకరాల వరికి ఎకరాకు 10 వేలు నష్టపరిహారం ఇవ్వాలని వడ్లమన్నాడు గ్రామ వ్యవసాయ కార్మిక కౌలు రైతు సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గత 4 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామాలలో దరిదాపు వరి పొలాలు అన్ని తీవ్ర ముంపుకు గుర య్యాయి. బుధవారం వడ్లమన్నాడు గ్రామ కౌలు రైతు,వ్యవసాయ కార్మిక కమిటీ అధ్యక్షులు మాదాసు సుబ్బయ్య,మాదాసు మురళీకష్ణ రైతులతో కలిసి ముంపునకు గురైన పంట పొలాలను పరిశీలించారు. ఎద జల్లిన వరి మొక్కలు మొత్తం నడుంలోతు నీళ్లల్లో మునిగి నాని చనిపోయాయని మొత్తం 3 వేల ఎకరాలు ముంపుకు గురయ్యాయని, గ్రామాన్ని యూనిట్ గా తీసుకొని వెంటనే రెవెన్యూ అధికారులు, వ్యవసాయ అధికారులు ఏన్యూమరేషన్ చేసి నిర్ధారణ చేసి, ఎకరాకు 10 వేలు నష్ట పరిహారం వెంటనే ప్రభుత్వం ,వ్యవసాయ మంత్రి ప్రకటన చెయ్యా లని డిమాండ్ చేశారు. గ్రామ కౌలురైతు సంఘం కార్యదర్శి అగ్ని హోత్రం భావన్నారాయణ, రైతులు శేషం వెంకన్న, బొప్పన వెంకన్న, తోట వెంకటేశ్వరరావు, మండా శివకాకని, గవిసే శ్రీనివా సరావు, పాలేటి రత్నారావు, పామర్తి అనిల్ కుమార్ పాల్గొన్నారు.

ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి : సిపిఎం

ప్రజాశక్తి-గన్నవరం (హనుమాన్ జంక్షన్) : మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా బాపులపాడు మండలంలో వేలాది ఎకరాల్లో వరి పైరు నీట మునిగి నష్టం జరిగిందని, రైతులను ప్రభుత్వం ఆదుకునేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని సిపిఎం బాపులపాడు మండల కార్యదర్శి బేతా శ్రీనివాసరావు కోరారు. ఇప్పటికే రైతులు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి వరి నాట్లు పూర్తి చేశారని, ఈ నేపథ్యంలో వర్షాలు కురియడం తో పైరు రోజుల తరబడి నీటిలో ఉండి కుళ్లిపోయే పరిస్థితి వచ్చింది అన్నారు. మరోసారి వరి సాగు చేసేందుకు రైతుల వద్ద విత్తనాలు లేవని చెప్పారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం రైతులకు విత్తనాలు ఎరువులు ఇవ్వడంతో పాటు కొంత ఆర్థిక సహాయం కూడా చేయాలన్నారు.

కొడాలిలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలోని శ్రీకాకుళం, కొడాలి సచివాలయాలలో జోరు వానలోనూ సైతం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని బుధవారం అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు తుమ్మల మురళీకష్ణ, ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు, కొడాలి గ్రామ సర్పంచ్ చలపాటి రాణి, ఎంపిటిసి కొండేటి నీలవేణి, సచివాలయ మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, పిఏసీఎస్ అధ్యక్షులు పరుచూరి రామకష్ణ పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేయాలని ఆందోళన

ప్రజాశక్తి-గుడివాడ : రోడ్ల మరమ్మత్తులు చేయాలని కోరుతూ జోరు వర్షంలో మోకాళ్ళ మీద నిలబడి జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) నిరసన తెలిపారు. బుధవారం స్థానిక కవిరాజకళామందిరం సమీపంలోని చింతలకాల్వపైన స్లాబ్‌కు పెద్ద గోయి పడడంతో ప్రయాణికులకు ప్రమాదం జరగకుండ మరమ్మత్తులు చేయాలని కోరుతూ జనసేన నాయకుడు ఆర్కె మోకరించి నిరసన తెలిపారు. విషయం తెలుసుకున్న మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ స్పందించి మరమ్మతులను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె అయ్యప్ప, దివిలి సురేష్, గంట అంజి, పందేళ్ళ శీను, చరణ్ తేజ్, తదితరులు పాల్గొన్నారు.

పెనుగంచి ప్రోలులో స్థానికులకు జాగ్రత్తలు చెప్పున్న పోలీసులు

మైలవరంలో నీట మునిగిన చేలు...

వెలంపల్లి కాలనీలో పరిశీలిస్తున్న రామయ్య

కంచికచర్లలో రోడ్డుపై ప్రవహిస్తున్న వాగు...

ఇబ్రహీంపట్నంలో జగనన్న కాలనీ...

నందిగామలో చెరువును తలపిస్తున్న ప్లాట్లు

సింగ్‌నగర్‌లో మల్లాది విష్ణు పర్యటన

మైలవరంలో చెరువును తలపిస్తున్న రోడ్డు

వన్‌టౌన్‌లో పర్యటిస్తున్న బోయి సత్యబాబు

పొంగుతున్న వాగులు..వంకలు...

వత్సవాయిలోని లింగాల బ్రిడ్జిపై...

ప్రజాశక్తి - విజయవాడ : ప్రకాశం బ్యారేజికి వరద నీటి ఉధృతి పెరిగింది. తెలంగాణాలో కురుస్తున్న భారీ వర్షాలకు మున్నేరు, వైరా, కట్టలేరు, పాలేరు వంటి పాయల నుంచి 80 వేల క్యూసెక్కుల వరద నీరు బ్యారేజికి వచ్చి చేరుతుంది. అయితే వచ్చిన వరద నీటిని 40 గేట్లు రెండు అడుగులు, మరో 30 గేట్లు ఒక అడుగు ఎత్తు ఎత్తి దిగువకు పంపిస్తున్నారు. ఈ రాత్రికి 10-15వేల క్యూసెక్కుల వరద నీరు పెరిగే సూచనలు కనిపిస్తున్నాయని బ్యారేజి అధికారులు వివరిస్తున్నారు. ప్రస్తుతం 12 అడుగుల నీటి మట్టం బ్యారేజి వద్ద ఉంది. పలు లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరింది. రోజుల తరబడి ఒక మోస్తరు వర్షం కురుస్తూనే ఉంది. ప్రకాశం బ్యారేజి నుంచి 80 వేల క్యూసెక్‌ల నీటిని దిగువకు పంపిస్తుండటంతో కృష్ణలంక 20, 21 డివిజన్ పరిధిలో చేపట్టిన కృష్ణానది రిటైనింగ్ వాల్ నిర్మాణపు పనులకు బ్రేక్‌పడింది. రిటైనింగ్ వాల్ నిర్మాణం చేపట్టడానికి పిల్లర్స్ కోసం తీసిన గోతుల్లోకి భారీ మొత్తంలో నీరు చేరింది. 20 శాతంలోపులోనే వాల్ నిర్మాణపుపనులు జరిగాయని, ఈ లోపులో వరద నీరు రావడంతో వాల్ నిర్మాణపు పనులు అర్ధాంతరంగా ఆగిపోయియి. వర్షపు నీటిలో నగర ప్రజలను విఎంసి పాలకవర్గం ముంచుతుందని సిపిఎం ఫ్లోర్‌లీడర్, పశ్చిమ సిటీ కార్యదర్శి బోయి సత్యబాబు విమర్శించారు. స్ట్రామ్ వాటర్ డ్రైనేజి స్కీమ్‌పై ఆయన మాట్లాడుతూ...ఈ నెల 31న జరిగే కౌన్సిల్ సమావేశంలో ఈ అంశంపై అధికారపక్షాన్ని కౌన్సిల్‌లో నిలదీయడం జరుగుతుందన్నారు. ఎంతో ప్రాధాన్యత కల్గిన ఈ పథకంను పూర్తి చేయడానికి విజయవాడకు రూ. 461 కోట్ల కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయగా, ఆ నిధుల్లోని 289 కోట్లు దారి మళ్లించి, రాష్ట్ర ప్రభుత్వం తన అవసరాలకు వినియోగించుకుందన్నారు.

ప్రజాశక్తి - నందిగామ : ఎడ తెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు బుధవారం నందిగామ పరివాహక ప్రాంతంలో మున్నేరు ఆయకట్టు పరిధిలో మాగాణి పంటపొలాలు పూర్తిగా నీట మునిగాయి. మాగాణి నారుమళ్ళుపూర్తిగా నీట మునిగాయి. మున్నేరు ఆయకట్టు పరిధిలో సుమారు 16 వేల ఎకరాల్లో మాగాణి, మెట్ట పంటలు పత్తి, మిర్చి, అపరాలు సాగవుతున్నాయి. అనాసాగరం జగనన్న కాలనీకి చెందిన సుమారు 1000 గృహాలు ముంపునకు గురయ్యాయి. నందిగామ పట్టణ శివారు అంబారుపేట బైపాస్ అండర్ పాస్ 65వ నెంబర్ జాతీయ రహదారి పూర్తిగా గతుకులు, గుంటలు పడటంతో వాహనాలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. సుమారు ఫర్లాంగు వరకు రహదారి పూర్తిగా గుంటలు పడటంతో బస్సులు, లారీలు, కార్లు, ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

తుపాను పట్ల అప్రమత్తంగా ఉండాలి...
నందిగామ ఆర్డీఓ రవీంద్ర రావురావు

తుఫాను కారణంగా నందిగామ ప్రాంతం తోపాటు ఎగువ ప్రాంతంలో కురుస్తున్న భారీ వర్షాలకు ఉపనదులైన మున్నేరు, వైరా, కట్టలేరులకు భారీగా వరద నీరు వచ్చి చేరుతోందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నందిగామ ఆర్డీఓ రవీంద్ర రావురావు సూచించారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కష్ణానదిలో 73,240 క్యూసెక్కుల వరద నీరు వస్తోందని, ఈ నేపథ్యంలో నందిగామ రెవిన్యూ డివిజన్ పరిధిలో ఉపనదులు, కష్ణానది పరివాహక ప్రాంత గ్రామాల ప్రజలు ఎట్టి పరిస్థితులలోనూ నీటిలోకి వెళ్ళవద్దని కోరారు.

కంచికచర్ల : ఐదో రోజు ఎడతెరిపి లేకుండా వర్షం కురిసింది. మంగళవారం ఉదయం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు కంచికచర్లలో సుమారు 10 సెంటీమీటర్ల వర్షం కురిసింది. రోడ్లు జలమయమయ్యాయి. జనం బయటకు రావటానికి ఇబ్బందులు పడ్డారు. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు వైరా, కట్టెలేరు, మునేరు వరద ప్రవాహం చేరింది. వీరులపాడు మండలం పల్లంపల్లి, నందిగామ మండలం దాములూరు గ్రామాల మధ్య వైరా, కట్టెలేరుకు వరద నీరు చేరటంతో కాజ్‌వే పై వరద ప్రవహించింది. దీంతో అప్రమత్తమైన రెవెన్యూ అధికారులు రాకపోకలు నిలిపి వేశారు. జుజ్జూరు రోడ్డు వర్షం నీటితో చెరువును తలపించేలా తయారైంది.

వత్సవాయి : మండలంలోని లింగాల బ్రిడ్జిపై రాకపోకలు నిలిచిపోయాయి. ఎగువ ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్రం వరంగల్ జిల్లా పాకాల చెరువు వద్ద నుండి కురుస్తున్న వర్షాలకు దిగువ ప్రాంతాల వరకు ప్రవహిస్తున్నాయి. ఖమ్మం జిల్లా మీద ఎన్టీఆర్ జిల్లా పోలంపల్లి రాజీవ్ గాంధీ మునేరి డ్యాంకు వరద నీరు చేరుతుంది. దీంతో చెక్ డాం నుండి దిగువకు లింగాల బ్రిడ్జిపై వరద నీరు ప్రవహిస్తుంది. దీంతో రాకపోకలు నిలిపివేశారు. పోలీసులు, వీఆర్వోలు, వీఆర్ఏలు రాత్రి వేళల్లో సైతం పికెట్ నిర్వహించారు. మండలంలోని పలు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. పోలంపల్లి సప్త వద్ద రోడ్డుపై నీరు ప్రవహించింది. వత్సవాయి- కొత్త వేమవరం వెళ్లి రహదారిలో వద్ద ఉన్న చప్టాపై వరద నీరు ఉదతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే అండర్ పైసల వద్ద వర్షపు నీరు నిలిచిపోయింది. రాకపోకలకు అంతరాయం కలిగింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు.

మైలవరం : నియోజకవర్గంలోని పలు వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. మైలవరంలోని సూరిబాబు పేట, బాలయోగి నగర్ వద్ద ఉన్న చప్టా పై వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో రాకపోకలు నిలిచి పోయా యి. మండలంలోని పోరాటనగర్, వెదురుబీడం వద్దగల కాకర్ల వాగుపై వరద ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్తం భించాయి. ఏసిపి. ఎం రమేష్, సిఐ మోహన్ రెడ్డి వాగుపై వరదను పరిశీలించి స్థానికులను అప్రమత్తం చేశారు.

ఇబ్రహీంపట్నం : కొండపల్లిలోని జగనన్న ఇళ్ళకు వరద ప్రమాదం పొంచి ఉన్నట్టు స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొండపల్లి నుంచి ఈలప్రోలు వెళ్లడానికి నూతన వంతెన నిర్మాణము చేపట్టారు. వంతెన నిర్మాణము సగంలో ఉండటంతో నిర్మాణానికై తీసిన గుంట ఈ వర్షాలకు నిండిపోయింది. బుడమేరు వరద ఉదతం కావడంతో వరద ఇంకా పెరిగితే జగనన్న లేఅవుట్లకు అడ్డంగా ఉన్న కట్ట తెగే అవకాశం ఉండటంతో స్థానికులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు.

పెనుగంచిప్రోలు : మండలంలోని వాగులు వంకలు, పొంగి, పొర్లుతున్నాయి. తెలంగాణా రాష్ట్రం వరంగల్, ఖమ్మం జిల్లాలో కూడా కురుస్తూనే వున్న భారీ వర్షాలకు వరద నీరు స్థానిక మునేరుకు నీరు వచ్చి చేరడంతో ఉదతంగా ప్రవహిస్తోంది. దాదాపు రెండు అడుగులు తేడాతో మునేరు కాజ్ వేకు అనుకుని వరద ప్రవహిస్తుంది. అమ్మవారి ఆలయం వద్ద కేశఖండన శాల లోకి, పలు ప్రదేశాల్లో వరద నీరు ప్రవహిస్తోంది. ఆ ప్రాంతంలో వ్యాపారస్తులకు ఖాళీ చేయించారు. ఆ ప్రాంతంలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు అధికారులు తరలించారు. కాజ్‌వేపై రాకపోకలు నిలిపి వేశారు. మునేరు వెంబడి వరద ప్రవాహాన్ని తహశీల్దార్ లక్ష్మి కళ్యాణి, ఎస్ఐ దుర్గా ప్రసాద్ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. మునేరు కాజ్ వే వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీటిలో పెద్ద పెద్ద వక్షాలు కొట్టుకొని వచ్చి కాజ్‌వే కానాలకు అడ్డుపడగా ఆ ప్రమాదాన్ని గమనించిన నందిగామ ఎసిపి జనార్దన్ నాయుడు, జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ జానకిరామ్, గ్రామపంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి దగ్గర ఉండి జెసిబి సహాయంతో స్వయంగా కాజ్‌వేకి అడ్డుపడిన భారీ వృక్షాలను తొలగించారు. దాదాపు గంటకుపైగా వర్షంలో తడుస్తూ పోలీస్ అధికారులు సర్పంచ్ వేల్పుల పద్మకుమారి గ్రామాభివద్ధి కమిటీ చైర్మన్ వేల్పుల రవికుమారు చెత్త, చెట్లు అడ్డు లేకుండా తొలగింపజేశారు.

సింగ్‌నగర్ : ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వంలో గుర్తించిన సమస్యాత్మక ప్రదేశాలలో అధికారులతో కలిసి బుధవారం ఆయన స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. న్యూరాజరాజేశ్వరిపేట, పోస్టుమాన్ రామచంద్రరావు వీధి, పటేల్ నగర్, ఎల్బీఎస్ నగర్, రాజీవ్ నగర్, కండ్రిక, భానునగర్ లలో విస్తృతంగా పర్యటించారు. అవసరమైన ప్రదేశాలలో మెరక తోలించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. అలాగే సైడ్ డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని.. చెత్త, సిల్ట్ కారణంగా ఎక్కడా నీరు నిలిచే పరిస్థితి ఉండకూడదన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రైల్వే పనుల కారణంగా న్యూ రాజరాజేశ్వరిపేట నుంచి అయోధ్యనగర్‌కి వెళ్లు రహదారిని తాత్కాలికంగా మూసివేయడం జరిగిందని.. వీలైనంత త్వరలో మరలా పునరుద్ధరిస్తామని మల్లాది విష్ణు తెలియజేశారు.

ఇంద్రకీలాద్రి ఘాట్‌రోడ్డు మూసివేత

వన్‌టౌన్ : నగరంలో భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా కొండపైన రాళ్లు మెతకబడి పడుతుండటంతో ప్రమాదాలు నివారించేందుకు ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డులో ఎటువంటి వాహనాలు తిరగకుండా, రోడ్డును బుధవారం నుండి మూసివేసినట్లు దుర్గగుడి కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ తెలియజేశారు. భారీ వర్షాల కారణంగా ఈనెల 25వ తేదీ మంగళవారం రాత్రి కొండపై కొన్ని చిన్న చిన్న రాళ్లు ఘాట్ రోడ్డు వద్ద పడ్డాయని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో కొండ చరియలు విరిగి కింద పడకుండా ఘాట్ రోడ్‌లో కొండ చుట్టూ మెష్ ఉన్నప్పటికీ భక్తుల రక్షణను దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా వర్షాభావ పరిస్థితులు తగ్గుముఖం పట్టేవరకూ శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం ఇంద్రకీలాద్రి ఘాట్ రోడ్డులో అన్ని రకాల వాహన రాకపోకలు నిలుపుదల చేసినట్లు ఇఓ భ్రమరాంబ తెలిపారు. అంతర్గత రోడ్లు, చుట్టుపక్కల పల్లపు ప్రాంతాలు ముంపు ప్రాంతాలుగా మారిపోయాయని సిపిఎం ఫ్లోర్‌లీడర్, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు విమర్శించారు. ఈ సందర్భంగా వర్షపు నీటి ముంపునకు గురై, మునిగిపోయిన గొల్లపాలెం గట్టు రోడ్డు, పరశురామయ్య వీధి, పీతల కనకయ్య వీధులను బుధవారం వర్షం సైతం లెక్కచేయకండా బోయి సత్యబాబు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ స్థానికుల ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ గణపతిరావు రోడ్డు, కేటి రోడ్డు సిమెంట్ రోడ్డు వేయటమే గాక, బాగా ఎత్తులో నిర్మించటంతో పల్లపు ఇళ్లు, చుట్టుపక్కల రోడ్లు వర్షం నీటితో మునిగిపోవటంతో, వాహనదారులు, ప్రజల రాకపోకలు సాగించేందుకు పలు ఇబ్బందులు పాలు అవుతున్నారని తెలిపారు. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం 54వ డివిజన్లో చెరువుల్ని తలపించేలా ఉన్నాయని డివిజన్ టిడిపి నాయకులు తాజుద్దీన్ ఆవేదన వ్యక్తం చేశారు. అబ్దుల్ ఖాదర్ వీధి, మహాలక్ష్మి టెంపుల్ వీధి, మహబూబ్ సుభాని వీధి, కట్టా వారి వీధి, ఇస్మాయిల్ వీధి, నూకల వారి వీధి, గాంధీ బొమ్మ సెంటర్ చిన్నపాటి వర్షాలకు ప్రజలు బయటకు రాని పరిస్థితి నెలకొందని వాపోయారు.

భవానీపురం : వారం రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకి 42వ డివిజన్ భవానీపురంలోని హౌసింగ్ బోర్డుకు చెందిన వెలంపల్లికాలనీ 300, 450 ఎస్.ఎఫ్.టీ కాలనీలో బ్లాక్స్ మధ్య వర్షపు నీరు నిలవడంతో ఇళ్లల్లోకి వర్షపు నీటితో పాటు డ్రైనేజ్ వాటర్ చేరిపోయింది. దీంతో. బుధవారం ఇళ్లల్లోకి నీరు చేరడంతో ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నా అధికార పార్టీ పట్టించుకోకపోవడంతో మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్యకి బాధితులు ఫోన్ చేసి గోడు వెళ్ళబోసుకున్నారు. దీంతో ఆ ప్రాంతానికి చేరుకున్న రామయ్య పరిస్థితిని వెంటనే విఎంసి కమిషనర్ దష్టికి ఫోన్ ద్వారా సమస్యను తీసుకువెళ్లి వర్షపు నీరు తోడేందుకు ఎయిర్ టెక్ మిషన్ ఏర్పాటు చేయమని కోరగా ఆయన ఏర్పాటు చేశారు. దీంతో వర్షపు నీటిని తోడించి శానిటరీ ఇన్స్‌పెక్టర్ ద్వారా పనులు చేయించారు. ఈ సందర్భంగా రామయ్య మాట్లాడుతూ గతంలోని బ్లాక్ మధ్య పార్కు నిర్మించేటప్పుడు ప్రతి బ్లాక్‌కి వేస్ట్ వాటర్, వర్షపు నీరు వెళ్లేందుకు ఔట్ ఫాల్ డ్రైన్ ఏర్పాటు చేయమని సూచించానని, కానీ అధికారుల నిర్లక్ష్య వైఖరి వల్ల ఈ సమస్య ఏర్పడిందని అన్నారు. ఇప్పటికైనా కార్పొరేషన్ అధికారులు 300, 450 ఎస్.ఎఫ్.టీ కాలనీలో బ్లాక్స్ మధ్య ఉన్నటువంటి సమస్యలని పరిష్కరించాలని కోరారు. పశ్చిమ నియోజకవర్గం 42 డివిజన్లో హౌసింగ్ బోర్డ్ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మించకుండా కాలనీ బ్లాకుల మధ్య వైఎస్ఆర్‌సిపి ప్రచార అర్భాటం కోసం పార్కు నిర్మాణం చేపట్టారు. అయితే గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల అక్కడ కింద నివసిస్తున్న ఇళ్ళల్లోకి నీరు చేరిపోవటంతో అనేక ఇబ్బందులకు గురవుతున్నారని 42వ డివిజన్ జనసేన అధ్యక్షురాలు తిరుపతి అనూష ఆవేదన వ్యక్తం చేశారు. నిన్న రాత్రి ఇక్కడ నాలుగు ప్యానెల్ బోర్డులు కాలిపోయి చాలామందికి కరెంట్ లేని పరిస్థితిలో ఉన్నారని తెలిపారు.

(ప్ర.వి)

బందరులో రహదారులు జలమయం

ప్రజాశక్తి-మచిలీపట్నం అర్బన్ : మూడు రోజుల నుండి విస్తారంగా కురుస్తున్న వర్షాలకు బందరు ప్రజలు జలదిగ్బంధంలో చిక్కుకున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవటం, ఉన్న డ్రైనేజీలు పూడిపోయి వర్షపునీరు ఎక్కడికక్కడే నిలిపోవటంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. డ్రైనేజీలోని పూడికలు తీయకపోవటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అంటున్నారు. నగర పాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలోని అధికారులు ఇష్టానుసారంగా అనధికార నిర్మాణాలకు అనుమతులు ఇస్తున్న కారణంగా డ్రైనేజీలు సైతం ఆక్రమించుకుని ఇళ్ళ నిర్మాణాలు చేస్తుండటంతో ఈ పరిస్థితి ఏర్పడిందని నగర వాసులు అంటున్నారు. మామూలు రోజులలో డ్రైనేజ్ మురుగునీరు ప్రవహించే పరిస్థితి లేదని అలాంటిది ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నీరు ఎలా పారుతుందని పలువురు ప్రశ్నిస్తున్నారు. కాగా నగరపాలక సంస్థ సిల్ట్ తీసే పని ఏప్రిల్ నెలలో ప్రారంభించినా సకాలంలో పూర్తి చేయలేక పోయిందని వాదనలు వినిపిస్తున్నాయి. మొదటిగా ప్రధాన డ్రైనులు తరువాత వార్డులలోని డ్రైనులు పూడిక సిల్ట్ తీసే కార్యక్రమం చేశారు. అయితే ప్రధాన డ్రైన్లు పూడిక సిల్ట్ తొలిగించే పనులు సకాలంలో పూర్తి కాకపోవటంతో డ్రైనులలోని వర్షపు నీరు నగరాన్ని ముంచెత్తింది. కాగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షంతో నగరం అతలా కుతలంగా మారింది. తాజాగా కురుస్తున్న వర్షాలతో పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. ఈ క్రమంలో ప్రధాన రహదారులు, రోడ్డుకు, కాలనీలు, వీధులు వర్షపునీటితో పూర్తిగా మునిగిపోవటంతో రాకపోకలు స్తంభించాయి. బందరు నగరంలోని పలు కాలనీలు, లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు ఎదురు కుంటున్నారు. నీట మునిగాక ప్రజాప్రతినిధులు, అధికారులు హడావుడి చేయటం పరిపాటయింది.

పారిశుధ్య కార్మికులకు రెయిన్ కోట్లు వితరణ

ప్రజాశక్తి-చల్లపల్లి : చల్లపల్లి గ్రామపంచాయతీలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు స్వచ్ఛ చల్లపల్లి రథసారథి ప్రముఖ వైద్యులు డీఆర్కే.ప్రసాద్ రెయిన్ కోట్లను వితరణగా ఇచ్చారు . వర్షాలు అతిగా కురుస్తున్న నేపథ్యంలో కురుస్తున్న నేపథ్యంలో కార్మికులు ఇబ్బందులు పడకుండా వారికి రక్షణగా రైన్ కోట్లను డీఆర్కే శుక్రవారం అందచేశారు. చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి రెయిన్ కోట్‌లను కార్మికులకు అందచేశారు. శానిటరీ ఇన్స్‌పెక్టర్ సుధాకర్ పాల్గొన్నారు.

వందలాది ఎకరాలు నీట మునక

- చెరువులను తలపిస్తున్న పంట పొలాలు
- డ్రెయిన్లలో కదలని నీరు
- ఆందోళనలో రైతులు

ఘంటసాలలో...

గన్నవరంలో...

మొవ్వలో...

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధిలో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వందలాది ఎకరాలు ఎద జల్లిన వరి, నాట్లేసిన వరి మొక్కలు, నారుమల్లు నీటమునిగాయి. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా డ్రైన్లలో నీరు పారుదల కాకపోవటంతో ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోయింది. ఖరీఫ్ సీజన్ ప్రారంభం సకాలంలో సాగునీరు రావటం, వర్షాలు అడపాదడపా పడటంతో రైతులు వ్యవసాయ పనులను ముమ్మరంగా కొనసాగించారు. మండలంలో గత 15 రోజుల నుంచి వరి నాట్ల పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న అధిక వర్షాలకు రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని గుండేరు, చిల్లలవాగు, గంజికాలువ, భీమనది ఛానల్, ఐనంపూడి డ్రైన్లలో విస్తారంగా పేరుకుపోయిన గుర్రపు డెక్క, తూటుకాడతో నీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడుతుంది. ఏ డ్రైన్ చూసినా వర్షపు నీరు పారే పరిస్థితి లేకపోవటంతో పంట పొలాల్లో రెండు అడుగులకుపైగా పొలాల్లో నీరు నిలబడి ఉండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నీటిలో మునిగి ఉన్న వరి నారు కుళ్లిపోయే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అంతేకాకుండా నారుమడులు సైతం పూర్తిస్థాయిలో దెబ్బతినే పరిస్థితి ఏర్పడింది. మండలంలోని అచ్చెంపాలెం, కొడాలి, కొత్తపల్లి, పూషడం, మల్లాయి చిట్టూరు, యండకుదురు, లంకపల్లి, దాలిపర్రు, ఘంటసాల, దేవరకోటతోపాటు పలు గ్రామాల్లో పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయి. వర్షం మరింత ఉధతమైతే తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని రైతులు వాపోతున్నారు.

అచ్చంపాలెం వద్ద గుండేరు కట్టకు గండి

ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే డ్రైన్లను ఆధునికరించాల్సిన సంబంధిత శాఖాధికారులు ఆ చర్యలు చేపట్టకపోవటంతో డ్రైన్లన్నీ గుర్రపుడెక్క, తూటుకాడతో విస్తారంగా పేరుకుపోయాయి. గుండేరు డ్రైన్ ప్రారంభం నుంచి చివరి వరకు గుర్రపు డెక్క, తూటుకాడతో నిండిపోవటంతో నీటి ప్రవాహాన్ని అడ్డుకుంటుంది. దీని కారణంగా అచ్చెంపాలెం గ్రామ శివారుల్లో గుండేరు కరకట్ట తెగి వందలాది ఎకరాలు ముంపుకు గురయ్యాయి. మచిలీపట్నం - చల్లపల్లి జాతీయ రహదారి పై పగులగండి వద్ద గుండేరు డ్రైన్ పై ఉన్న పాత వంతెన నీటి ప్రవాహానికి అడ్డంగా మారింది. వంతెన లోతట్టులో ఉండటం, దానికి అడ్డుగా డ్రైన్ నిండా గుర్రపు డెక్క నిండుకోవటంతో ఈ ప్రభావం ఎగువ ప్రాంతంలో ఉన్న పంట పొలాలపై పడింది. గంజికాలువ డ్రైన్లో నీటి ప్రవాహాన్ని గుర్రపు డెక్క, తూడుకాడ అడ్డుకోవటంతో సుమారు వందలాది ఎకరాలు ముంపుకు గురయ్యాయి. ఎక్కడి నీరు అక్కడే నిలిచిపోవటంతో రైతులే స్వచ్ఛందంగా గుర్రపు డెక్కను తొలగించే పనులు చేపట్టారు. ఐనంపూడి డ్రైన్ ఉధతంగా పొంగి ప్రవహిస్తున్నందున మల్లాయి చిట్టూరు, పూషడం, యండకుదురు గ్రామాల్లోని వరి పొలాలు నీటమునిగాయి. పొలాల్లో నీరు బయటకు కదిలే పరిస్థితి లేకుండాపోయింది. డ్రైనేజీ శాఖాధికారుల నిర్లక్ష్యం కారణంగానే తాము ఇబ్బందులు పడుతున్నామని రైతులు వాపోతున్నారు.

వర్షాలకు నీట మునిగిన ఇల్లు, వరి చేలు...

ప్రజాశక్తి-గన్నవరం (ఉంగుటూరు) : గత వారం రోజులుగా బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా కురుస్తున్నటువంటి వర్షాలు వల్ల ఉంగుటూరు మండలంలో వెన్నోతల,నాగర్పాడు, వెల్దిపాడు ఎలుకపాడు, ఉంగుటూరు, లంకపల్లి ముక్కపాడు,తేలప్రోలు, వేంపాడు చాగంటిపాడు, బుకినాల, చికినాల అవుటుపల్లి,ఆత్కూరు గ్రామాల్లో పల్లపుప్రాంతాల్లో ఉన్నటువంటి వరి చేలన్నీ నీళ్లల్లోమునిగి పోయాయి. ఇదే కానీ కొనసాగితే వరి పైరు కూడా పాడై కుళ్లిపోయే పరిస్థితి ఉందని రైతులు తెలిపారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి నీట మునిగినటువంటి పొలాలని పరిశీలించి పంట నష్ట అంచనాన్ని వెయ్యాలని ఏపీ కౌలు రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు టీవీ లక్ష్మణ స్వామి, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి అజ్మీర్ వెంకటేశ్వరరావు, మండల కమిటీ సభ్యులు రామరాజు, రామ్మోహన్ లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఎలుగుపాడు గ్రామంలో బుడమేరు పిలుగోడు వంతెన మీద చాపల చెరువుకి వెళ్లే వ్యాను నేత మునిగి ఇరుక్కుపోయింది. ఎదురు తన్ని పిల్లికోడుపొంగటంతో పక్కనున్నటువంటి ఇళ్లల్లోకి నీళ్లు వచ్చి అనేక ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు స్పందించి తక్షణ సహాయం అందించాలని కోరారు. అలాగే గన్నవరం మండలం కేసరపల్లి శివారు వెంకట నరసింహ పురం లో వర్షాలకు ఇల్లు నేట మునిగాయి. పలు గ్రామాల్లో రోడ్లన్నీ జలమయం అయ్యాయి. బాధ్యులను ఆదుకోవాలని కోరారు.

కేసరపల్లిలో నీట మునిగిన ఇళ్లు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం మండలం కేసరపల్లి పంచాయతీ పరిధిలోని వెంకట నరసింహ పురం కాలనీలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రావెల్ తో రోడ్లను మేరక చేయడం జరిగింది. మురుగునీరు వర్షపు నీరు వెళ్లడానికి డ్రైనేజీ సౌకర్యం లేదు. గత మూడు రోజులుగా పడుతున్న ఎడతెరిపిలేని వర్షాలకు డ్రైనేజీ వాటర్ వర్షపు నీరు కలిసిపోయి ఇళ్లల్లోకి ప్రవేశిస్తున్నాయి. దీంతో ప్రజలు బిక్కుబిక్కుమంటూ కాలం వెళ్ళతీస్తున్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని లంకపల్లి, మంటాడ, కపిలేశ్వ రపురం, ఆగినపర్రు తదితర గ్రామాలలో వర్షపు నీటితో పంట పొలాలు నీటమునిగి చెరువులను తలపిస్తున్నాయి. వేసవికాలంలో గుర్రపు డెక్క తీయించకపోవడం, కాలువల మరమత్తు చేయించకపోవడం ముంపుకు పొలాలు మునిగిపోయాయని పలువురు అంటు న్నారు. మొత్తం 5 వేల 840 ఎకరాల్లో పంటలు మునిగాయి.

జలమయమైన పల్లపుప్రాంతాలు.

ప్రజాశక్తి - మొవ్వ : గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో గ్రామాలు జలమయయ్యాయి. మునిగిపోయిన రహదారులతో వాహనదారులు ఇబ్బందులు పాలవుతున్నారు. వారం రోజులలో 23 నుంచి 25 సెంటీమీటర్ల వరకు కురిసిన వర్షం మూలంగా పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం కూచిపూడి నాట్య కళాపీఠం లోనికివెళ్లలేని పరిస్థితి ఏర్పడింది.ఇదిలా ఉంటే కళాపీఠం లోపల కూడా రహదారి తప్ప మిగిలిన ప్రాంతమంతా జలమయమైంది. నిల్వ ఉన్న నీటితో దోమలు ప్రవేశించే ప్రమాదం ఉందని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా జగనన్న కాలనీల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. రహదారులన్నీ పూర్తిగా జలమయమై రాకపోకలు కొనసాగించలేని పరిస్థితి ఏర్పడింది. బుధవారం దరిదాపు ఆరు సెంటిమీటర్ల పైగా వర్షం కురిసింది.

ఎడతెరిపి లేని వర్షాలతో రైతుల ఇబ్బందులు

ప్రజాశక్తి-అవనిగడ్డ : గత ఏడాది భారీ వర్షాలతో ఖరీఫ్ రబీ పంటలు దెబ్బతినగా ఈ ఏడాది ఖరీఫ్ మొదట్లోనే భారీ వర్షాలు వచ్చి మొదట్లోనే రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నాయి. తీవ్రమైన ఎండలు వడగాలలతో అల్లాడిన ప్రజలకు నైరుతి రుతుపవనాలు ఆలస్యంగా వచ్చినప్పటికీ సాగు సక్రమంగా ఉంటుందని ఆశపడుతున్న రైతుకు ఆదిలోనే ఎదురు దెబ్బ తగులుతోంది. దివిసీమ ప్రాంతంలో ముఖ్యంగా ఆవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో ఇప్పుడు నారుమడులు పోసుకుంటారు. అయితే నారుమళ్లు పోసుకోవడం ప్రారంభించిన మొదట్లోనే ఎడతెరిపి లేకుండా గత మూడు రోజుల నుండి వర్షాలు కొరయడంతో పోసిన నారుమల్లు కూడా వర్షపు నీటికి విత్తనాలు గుట్టపడి నారుమల్లు మెలవని పరిస్థితులు ఏర్పడి మరికొన్ని ప్రాంతాలలో మొలిచిన నారుమల్లు నీట మునిగి దెబ్బ తింటున్న పరిస్థితి కనిపిస్తోంది. దీనితో రైతులు దిక్కుతోచని పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. మరోవైపు కష్ణా నదికి వరద వస్తున్నట్లు అధికారులు హెచ్చరికలతో నదీ పరివాహక ప్రాంతంలోని ప్రజలను అధికారులు అప్రమత్తం చేస్తున్నారు

కంట్రోల్ రూమ్ ఏర్పాటు

ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ : జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ఆదేశాల మేరకు బందరు తహసీల్దారు కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తహసీల్దారు శ్రీవిద్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా వ్యాప్తంగా విస్తారంగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజల సౌకర్యార్థం కంట్రోల్ నెంబరు 08672222251 ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ఏదైనా అత్యవసర పరిస్థితులు ఏర్పడితే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియపరచాలని ఆమె కోరారు.

పమిడిముక్కలలో...

ఉయ్యూరులో...

ఘంటసాలలో..

రోడ్డుపై పడిన భారీ వృక్షం, తప్పిన ప్రమాదం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఎయంఎన్‌కే రహదారిలో కవుతరం విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో బుధవారం ఉదయం భారీ వక్షం రోడ్డుపైకి వరగడంతో ట్రాఫిక్ అంతరాయం సంభవించడం కాగా భారీ ప్రమాదం తప్పింది. గుడివాడ నుంచి మచిలీపట్నం వెళ్తున్న కాలేజీ బస్సు డ్రైవర్ ఒరిగిన వక్షాన్ని గమనించకపోవడంతో బస్సు పంట బోదులోకి దూసుకు వెళ్ళి నిలిచిపోవడంతో బస్సులో ప్రయాణిస్తున్న సుమారు 50 మంది విద్యార్థులు అత్యవసర ద్వారం ద్వారా ప్రమాదం నుండి బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న గుడ్లవల్లేరు ఎస్సై వి. ఎసేబు

పోలీస్ సిబ్బందితో వెంటనే సంఘటన స్థానానికి చేరుకొని జేబీసీ తో ఒరిగిన వక్షాన్ని తొలగించి ట్రాఫిక్ ను యధావిధిగా కొనసాగించేలా చేశారు.

హంసలదీవి సాగర తీరం గేట్ల మూసివేత

ప్రజాశక్తి-కోడూరు : బంగాళాఖాతం లో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో కురుస్తున్న భారీ వర్షాలకు హంసలదీవి సాగర తీరం బీచ్ ఎంట్రన్స్ గేట్లను మూసివేసినట్లు పాలకాయతిప్ప మెరైన్ సీఐ వల్లభనేని పవన్ కిషోర్ తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గేట్లను మూసివేశామని, భారీ వర్షాలు, సముద్ర అలల ఉధతి కూడా ఎక్కువగా ఉండటంతో పర్యటకుల రాకపోకలను నిషేధించినట్లు తెలిపారు. తదుపరి ఆదేశాలు వచ్చేవరకు బీచ్ గేట్లు మూసే ఉంటాయని తెలిపారు.

పవన్ కళ్యాణ్ దిష్టిబొమ్మ దహనం

మంత్రి జోగిపై వ్యాఖ్యలకు నిరసనగా

బిసి సంఘాల ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ : రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్‌పై, ఆయన కుటుంబ సభ్యులపై జనసేన నేతల వ్యాఖ్యలకు నిరసనగా విజయవాడ బెంజ్ సర్కిల్ వద్ద బిసి సంఘాల ఆధ్వర్యంలో బుధవారం పవన్ కళ్యాణ్ దిష్టి బొమ్మను దహనం చేశారు. ఈసందర్భంగా బిసి సంఘాల రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాగిత అజయ్ కుమార్ మాట్లాడుతూ జోగి రమేష్‌పై అవాకులు చెవాకులు పేలితే చూస్తూ ఊరుకోబోమని జనసేన నేతలను హెచ్చరించారు. ఇలాంటివి ఇకపై కొనసాగితే పవన్ కళ్యాణ్‌ను వీధుల్లో తిరగనివ్వబోమని, ఆయన సభలను అడ్డుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో బిసి సంఘాల నేతలు మూర్ల మహిధర్, మేకల నాని, అరేపల్లి రాకేష్, బెజవాడ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I,Ravuri KalayanaVenkata Lakshmi Deepika D/o R.Lakshmi Narayana, R/o D.No 1-3/21-24, Arivindha Street, Mayur Apartment, Vidyadharapuram, Vijayawada-12, have changed my name Ravuri KalayanaVenkata Lakshmi Deepika to Ravuri KalyanaVenkata Lakshmi Deepika an vide affidavit dated 19-07-2023 before Notary

ఎన్టీఆర్ జిల్లాలో విస్తారంగా వర్షాలు

ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి

బంగాళఖాతంలో వాయుగుండం ప్రభావం వల్ల గత మూడు రోజులుగా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. అయితే వాతావరణ శాఖ లెక్కల ప్రకారం జిల్లాలో పడాల్సిన వానల కంటే తక్కువ స్థాయిలోనే వర్ష పాతం ఉంది. బుధవారం జిల్లా వ్యాప్తంగా సగటున 68.85 సెంటీ మీటర్లు వర్షపాతం నమోదు కావాల్సి ఉండగా, ఇప్పటి వరకు 24.77 సెంటీమీటర్లు నమోదైంది. అత్యధికంగా తిరువూరులో 45.2, విస్సన్నపేటలో 42.2 వర్షపాతం నమోదైంది. రెడ్డిగూడెంలో 35.6, విజయవాడ రూరల్‌లో 35, మైలవరంలో 30.8, వీరుల్లపాడులో 35, ఇబ్రహీంపట్నంలో 30.2, గంపలగూడెంలో 33.2 చొప్పున వర్షపాతం నమోదైంది. జి.కొండూరులో 9.4, చందర్లపాడులో 7.2, పెనుగంచిప్రోలులో 9.8, జగ్గయ్యపేటలో 7.2, వత్సవాయిలో 7.6, నందిగామలో 10.4 సెంటీమీటర్ల చొప్పున వర్షపాతం నమోదైంది. ఇక విజయవాడ సెంట్రల్, విజయవాడ నార్త్, విజయవాడ పశ్చిమలో 26.2, కంచకచర్లలో 22.2, విజయవాడ తూర్పులో 26.6, ఏకొండూరులో 29.2 సెమీ చొప్పున వర్షం కురిసింది. జూన్ 1 నుంచి బుధవారం వరకు జిల్లాలో కురిసిన వర్షాపాతాన్ని ఒకసారి పరిశీలిస్తే జికొండూరుతోపాటు ఇబ్రహీంపట్నం మండలాల పరిధిలో వర్షాభావం ఉన్నట్లు వాతావరణ శాఖ గణాంకాలు పేర్కొంటున్నాయి. జి.కొండూరులో 25.9, ఇబ్రహీంపట్నంలో 23.6 సెమీ చొప్పున తక్కువగా వానలు కురిసాయి. జిల్లావ్యాప్తంగా ఏకొండూరులో మాత్రమే ఇప్పటి వరకు అధిక వర్ష పాతం నమోదైంది. ఈ ప్రాంతంలో కురవాల్సిన దాని కంటే దాదాపు 79 శాతం అధికంగా వర్షాలు పడ్డాయి. పెనుగంచిప్రోలు, నందిగామ, తిరువూరు, విస్సన్నపేట, కంచికచర్ల, విజయవాడ రూరల్‌లో కొంత మేరకు ఎక్కువ శాతం వానలు కురిసాయి. పెనుగంచిప్రోలులో 25.6, నందిగామలో 20.1, తిరువూరులో 25.5, కంచికచర్లలో 43.5, విజయవాడ రూరల్‌లో 27.5 శాతం చొప్పున ఎక్కువుగా వానలు కురిసాయి. ఇక మరి కొన్ని ప్రాంతాల్లో సాధారణ వర్షాలు కురిసాయి. విజయవాడ పశ్చిమ ప్రాంతంలో 5.8, విజయవాడ నార్త్‌లో 3.3, విజయవాడ తూర్పులో 19.3, విజయవాడ సెంట్రల్‌లో 4, రెడ్డిగూడెంలో 15.2, గంపలగూడెంలో11.2, వత్సవాయి10.3, వీరుల్లపాడులో 2.2 శాతంగా సాధారణ స్థాయిలో వర్షాలు కురిసాయి. ఇక జగ్గయ్యపేటలో 4.5, మైలవరంలో 0.3, విజయవాడ తూర్పులో దాదాపు 19.3 శాతం వరకు సాధారణ వర్ష పాతం కంటే తక్కువగానే వర్షాలు కురిసాయి.

IN THE HONOURABLE COURT OF DISTRICT CONSUMER REDRESSAL COMMISSION AT VISAKHAPATNAM
C.C.No. 92 / 2023

Between:
Sri Chattla Murali
. . . Complainant.

And:
I.G.K.Electrics., and Others
. . . Opposite Parties

NOTICE / SUMMONS

To
OP-3: Sytiqhub EV Solutions Pvt. Ltd., R.S.No. 218/1b2b, Near Paragon Industries, Surrampalli Village, Gannavaram,Vijayawada, Andhra Pradesh-521212
. . . . Opposite Parties 3

Please take notice that the above case was filed by the complainants against both of you causing deficiency of service by the opposite parties and the same was stands posted to serve notice to you for your appearance. Both of you, therefore, required to appear either in person or through an advocate on **09-08-2023 at 10-30 A.M.** before the Hon'ble Commission, failing which both of you will be set ex-parte and the matter will be decided in your absence.

(By Order of the Commission)
Ch.MURALI, Complainant
S/o. Nagireddy,
D.No. 58-11-140/9, NAD Kotha Road, Visakhapatnam-9

సవరణ

ఈనెల 22వ తేదీన అవనిగడ్డ ఎంఎల్ఎ శ్రీ సింహాద్రి రమేష్‌బాబు గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ కడవకొల్లు నరసింహారావు గారు ఇచ్చిన ప్రకటనలో నరసింహారావుగారి హోదా దివిమార్కెట్ కమిటీ ఛైర్మన్, వైఎస్ఆర్‌సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం సమన్వకర్త అని తప్పుగా వచ్చినది. శ్రీ కడవకొల్లు నరసింహారావు గారి హోదాను **కృష్ణా, ఎన్‌టిఆర్, గుంటూరుజిల్లాల రైతువిభాగం జోనల్ ఇన్‌ఛార్జి మరియు విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు** గా వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు ఆయన అభిమానులు గమనించగలరు.

పేరు మార్పు

నేను కుందురు వెంకటేశ్వర్లు S/o (లేటు) కుందురు వెంకట నారాయణ, నివాసం 41-28/1-22, కోరేనామయ్య వీధి, కృష్ణలంక, విజయవాడ, ఎన్.టి.ఆర్ జిల్లా. నా తండ్రి గారు పూర్వపు పేరు కుందురు నారాయణరెడ్డి. ఈ పేరును క్రొత్తగా మార్పు(సవరణ) చేయగా కుందురు వెంకట నారాయణ గా మార్పు చేయటం అయినది.

నేటినుండి నా తండ్రిగారి పేరును కుందురు వెంకట నారాయణ (**KUNDURU VENKATA NARAYANA**, S/o. కుందురు పిచ్చిరెడ్డి **KUNDURU PITCHI REDDY**) గా పిలవబడును. ఇంటి డాక్యుమెంట్లు మరియు భవిష్యత్తు సవరణల కొరకు

KONDAPALLI MUNICIPALITY : KONDAPALLI

Tender Notice No .4561427/2023-E1 **Dt. 26-07-2023**

E-PROCUREMENT TENDER NOTICE

1 No. of Works	:	2 Nos
2 Total value of Works	:	Rs. 10,00,000.00
3 Bid Document Download Starting Date	:	27-07-2023, 11.00 AM
4 Bid Document Download End Date	:	10-08-2023, 3.00 PM
5 Last Date & Time for receipt of bids	:	10-08-2023, 3.30 PM
6 Bid Opening Date	:	10-08-2023, 3.31 PM

S.No	NAME OF THE WORK	AMOUNT
1	Construction of cremation hall shed and providing Hindu burial ground, in ward no.29	8,50,000.00
2	Construction of CC Culverts at Roopak Jewellery to D.No.12-109(Ragala Jamalaiah house) at new current office road, in ward no.6, kondapalli municipality	1,50,00.00

Further details can be seen @ e-Procurement market place at **www.tender.apeprocurement.gov.in**

Sd/- Commissioner, KONDAPALLI MUNICIPALITY: KONDAPALLI

పెనుగంచిప్రోలు వద్ద మునేరు వరద ఉధృతి నేపథ్యంలో హెచ్చరికలు ఏర్పాటు చేసి బందోబస్తుగా ఉన్న పోలీసులు

అంతా అస్తవ్యస్తం

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కృష్ణాజిల్లాలో 90 వేల ఎకరాల్లో పంటలు మునిగిపోయాయి. భారీ వర్షాల కారణంగా ఎన్టీఆర్ జిల్లాలో 24.77 సెంటీమీటర్లు, కృష్ణాజిల్లాలో 1705.0 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.

ముంపులో బెజవాడ

పలు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు

ప్రజాశక్తి - విజయవాడ : ఎడతెరిపిలేని వర్షాలతో బుధవారం విజయవాడ నగరంలోని రాజీవ్‌నగర్, కండ్రిక, ఎల్‌బిఎస్ నగర్, భాను నగర్ తదితర ప్రాంతాల్లో పలుచోట్ల ఇళ్లల్లోకి నీరు ప్రవేశించాయి. బీసెంట్ రోడ్డు, గవర్నర్ పేట, బందరు రోడ్డు తదితర ప్రధాన రహదారులన్నీ జలమయమయ్యాయి. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైంది. దీంతో ప్రజల తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. కొండ ప్రాంతాల ప్రజలు కొండ చరియలు విరిగిపడతాయనే భయాందోళనతో బిక్కు బిక్కుమంటూ జీవనం సాగిస్తున్నారు. పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు ఆటంకం ఏర్పడింది. భూగర్భ డ్రైనేజీ పొంగిపొర్లుతోంది. కొన్నిచోట్ల డ్రైనేజీ నీరు సక్రమంగా ప్రవహించక ఇళ్లలోకి రివర్స్ వస్తున్నాయి. భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ రిపేర్లు సక్రమంగా లేవు. పంపింగ్ స్టేషన్లు పూర్తిస్థాయిలో పనిచేయటం లేదు.

ముంపు ప్రాంతాల్లో సిపిఎం నాయకులు బాబూరావు పర్యటన

ముంపునకు గురైన భాను నగర్ తదితర ప్రాంతాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు తదితరులు పర్యటించారు. బాధితులను పరామర్శించారు. ఈసందర్భంగా బాబురావు మాట్లాడుతూ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని, ఇళ్లలోకి నీరు ప్రవేశించడంతో వారి అవస్థలు వర్ణనాతీతంగా ఉన్నాయని అన్నారు. కొన్నిచోట్ల వంట చేసుకోవటం కూడా ఇబ్బందిగా మారిందన్నారు. నగరంలోని స్ట్రామ్ వాటర్ డ్రైనేజీ పనులు అసంపూర్తిగా మిగిలిపోవటంతో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందన్నారు. ప్రభుత్వ, నగరపాలక సంస్థ అధికారులు యుద్ధప్రాతిపదికన నీట మునిగిన ఇళ్లను, జలమయమైన రోడ్లను గుర్తించాలని, వర్షం నీరు బయటకు పోవడానికి మోటార్లు ఏర్పాటు చేయాలని, విద్యుత్ సరఫరా నిలిచిపోయిన ప్రాంతాలకు, ఇళ్లకు సరఫరా పునరుద్ధరించాలని కోరారు. అవసరమైన ప్రాంతాల్లో భోజనం, పునరావాసం ఏర్పాటు చేయాలని కోరారు. కొండ ప్రాంతాల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని, అత్యవసరంగా స్పందించడానికి ప్రత్యేక బందాలను ఏర్పాటు చేయాలని, కొండ చరియలు విరిగిపడిన ప్రాంతాల్లో శిథిలాలను తొలగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పర్యటనలో సిపిఎం నాయకులు కె.దుర్గారావు, పి.కష్ణమూర్తి, వై.సుబ్బారావు, ఎస్‌కె. ఆషా తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా డెల్టాలో డ్రైన్లు, పొలాలు ఏకమైన దృశ్యం

అసైన్డు భూముల గుర్తింపు : మంత్రి రోజా

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలపై ప్రశ్నించారు. అనంతరం మంత్రి రోజా మాట్లాడుతూ అసైన్డు భూముల్లో 355 ఎకరాలను పేద ఎస్‌సి, ఎస్‌టి, బిసి, ఒసి పేదలను గుర్తించి అందిస్తామన్నారు. జిల్లాలో ఇప్పటికే 3 సమీక్ష సమావేశాలు నిర్వహించామన్నారు. జగనన్న రాజాధానిలో 50 వేల మందికి ఇళ్ల స్థలాలు పంపిణీ చేసి ఇళ్ల నిర్మాణాలు కూడా ప్రారంభించారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు జగనన్నను ఎంత అభిమానిస్తారో గుడివాడ ప్రజలు కొడాలి నానీని అంతే అభిమానిస్తున్నారని అన్నారు. జగనన్న పాలనలో ప్రజలు ఎంతో సుభిక్షంగా ఉన్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అపరాజితసింగ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ గుడివాడ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో

ఇ.పి. నెం. 1/2023 ఇన్ ఓ.యస్. 169/2018

బిట్వీన్
కె.అప్పలరాజు. .... డిహెచ్‌ఆర్
అండ్
1) కె.సరోజిని (డైడ్) 2) కె.లత
3) ఎం.మౌనిక 4) కె.జ్యోతి
5) డి.దుర్గాభవాని ... జెడిఆర్స్

పై నెంబరు కేసులోని 3వ జెడిఆర్ అయిన మేడంకి మౌనిక అను వారికి కోర్టు ద్వారాను మరియు రిజిష్టర్ పోస్టు ద్వారాను అనేక పర్యాయములు Order 21 Rule 22 & Section 151 CPC ప్రకారము నోటీసులు పంపినను అమలు జరగనందువలన శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఈ ప్రకటన వేయడమైనది. పై కేసులో 3వ జెడిఆర్ అయిన మేడంకి మౌనిక భర్త: మేడంకి రాము, నివాసం: ఈదులమద్దాలి, పెదపారుపూడి మండలం, అను వారు ది. 21-8-2023వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టు జడ్జి గారి ముందు స్వయంగా గాని లేదా ప్లీడరుగారి ద్వారా గాని హాజరై ఆక్షేపణలు వున్న యెడల తెలియపర్చవలయును. లేనియెడల మీ పరోక్షమందు పై నెంబరు కేసును తీర్మానం చేయుదురని తెలియపర్చుడమైనది.

(శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం)

వాయిదాతేది: 21-8-2023

నందమాల వెంకట సుబ్రహ్మణ్యేశ్వరరావు,
M.Com., B.L.
Advocate & Ex.AGP,
Gudivada.
Cell : 98850 97277

<u>వేలం ప్రకటన</u>

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, నూజివీడులో

ఇ.పి. 31/2012 ఇన్ ఓ.యస్. 110/2006

బిట్వీన్:
చనుమోలు రమాదేవి *-డి. హెచ్. ఆర్.*
మరియు
చనుమోలు వెంకటేశ్వరరావు *-జె. డి. ఆర్.*

కృష్ణా జిల్లా, ప్రస్తుతం యన్.టి.ఆర్. జిల్లా, మైలవరం సబ్‌రిజిస్ట్రార్ వారి యిలాకా, జి.కొండూరు మండలం, నరసాయగూడెం గ్రామ ఆర్.యస్. నెం. 11/3 దాఖలా య. 1-67 సెంట్ల భూమి పై తెలిపిన జె.డి.ఆర్. సంపూర్ణ స్వాధీన భుక్తములలో వుండి ఈ డిక్రీ బాకీ క్రింద జప్తు ఛార్జి కాబడి, వేలం కావలసియున్న ఆస్తికి హద్దులు:
తూర్పు: చనుమోలు రమేష్ గారి భూమి.
దక్షిణం: చనుమోలు సాంబశివరావు గారి భూమి.
పడమర: సిహెచ్.సురేష్ గారి భూమి.
ఉత్తరం: పులివాగు
డి. హెచ్. ఆర్. విలువ: రూ. 3,00,000/-
అమీనా విలువ: రూ. 4,00,000/-

పైన తెలిపిన ఆస్తిని శ్రీ కోర్టు వారు **ది. *04-08-2023*వ తేదీన ఉదయం *10.30* ని॥లకు** *బహిరంగ వేలం వేయుదురు. కావున కావాల్సినవారు పాడుకొనవచ్చును.*

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

యమ్. రమేష్
డి. హెచ్. ఆర్. తరపు న్యాయవాదులు
నూజివీడు, సెల్: 9440257636

ముంపు ప్రాంతాల పరిశీలన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము గుడ్లవల్లేరు మండలంలోని డోకిపర్రు, వడ్లమన్నాడు, కవుతరంలో ముంపుకు గురైన పంట పొలాలను బుధవారం పరిశీలించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా కాలువలు పొంగి పొర్లుతున్నాయి. డోకిపర్రు గ్రామంల నుంచి వెళ్తున్న వడ్లమన్నాడు డ్రైన్ లో గుర్రపు డెక్క అడ్డుపడడంతో నీటి ప్రవాహానికి ఇబ్బందులు తలెత్తాయని రైతులు తమ సమస్యను వెనిగండ్లకు రాము దష్టి తీసుకురాగా వెంటనే ప్రొక్రైన్ ఏర్పాటుచేసి గుర్రపు డెక్క తో పాటు పూడిక తీసే ఏర్పాట్లను చేశారు. ఈ సందర్భంగా వెనిగండ్ల రాము మాట్లాడుతూ ప్రస్తుతం కురుస్తున్న వర్షాలు కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వర్షం నీటికి కాలువలు, బోదులు పొంగి పొర్లుతుండటం తో పొలంలో నీళ్ల బయటకు పోయే పరిస్థితి కనపడట్లేదని అన్నారు. రైతులు పడుతున్న ఇబ్బందులు చూడలేక వారికి సాయపడాలని ఉద్దేశంతో ప్రొక్లైన్ ఏర్పాటు చేయడం జరిగిందని కాలువలు సరి చేయడం ద్వారా వర్షపు నీరు త్వరితగతిన దిగువక పోయే ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. వడ్లమన్నాడు డ్రైన్ గతంలో ముంపుకు గురికాలేదని వెనిగండ్ల తెలిపారు. గడిచిన నాలుగేళ్లుగా వడ్లమన్నాడు డ్రైన్ కు మరమ్మత్తులు నిర్వహించిన దాఖలాలు లేవని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సకాలంలో పూడికలు తీసి ఉంటే ఇప్పుడు ఈ దుస్థితి నెలకొని ఉండేది కాద ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ వల్లభనేని వెంకటరావు, డోకిపర్రు తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట్ వీరమాచినేని శివప్రసాద్, వీరమాచనేని మురళి, జోగి వెంకటేశ్వరరావు, గోశాల లవ కుమార్, జోగి దుర్గాప్రసాద్, మోర్ల సుబ్బు , జోగి నరసింహ పాల్గొన్నారు.

నీట మునిగిన పొలాలు పరిశీలిస్తున్న రావి వెంకటేశ్వరరావు

వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : రావి

ప్రజాశక్తి-గుడివాడ : ఆకాల వర్షానికి రైతులు వరి పోలాలు దెబ్బతిని అనేక ఇబ్బందులు పడుతుంటే వాటిని కనీసం పట్టించుకోకుండా ఎమ్మెల్యే కొడాలి నాని, మంత్రి రోజాలు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించడం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు విమర్శించారు. బుధవారం గుడ్లవల్లేరు మండలంలోని అంగలూరు, చంద్రాల, విన్నకోట, కట్టవానిచెరువు, చింతలగుంట, పురిటిపాడు, చిన్నగోన్నూరు, తాడిచర్ల, దగ్గుమిల్లి గ్రామాలలో అకాల వర్షాలకు దెబ్బతిన్న వరి పొలాలను రైతులతో కలిసి రావి పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వర్షాం వల్ల రైతులు పంటలు మునిగిపోయి ఎంతో అవేదనకు గురి అవుతుంటే పాలక పాక్షం కనీసం అధికారులను పంట పోలాల వద్దకు వెళ్ళాకుండా సమీక్షా సమావేశాలు నిర్వహించడం శోచనీయమన్నారు. వెంటనే మునిగిపోయిన పొలాలను గుడ్లవల్లేరు తాసిల్దార్, సంబంధిత వ్యవసాయ శాఖ, ఇరిగేషన్, డ్రైనేజీ అధికారులు సత్వరమే ముంపు తొలగే ఏర్పాట్లు చేసి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో శాయన పుష్పావతి, అడుసుమిల్లి రామ్మోహన్‌రావు, కొడాలి రామరాజు శాయన ప్రసాద్, బొర్రా ధన కోటేశ్వరరావు, పెద్ది పోయిన నరసింహారాజు, అడుసుమిల్లి రాము, మాదిరి జీవన్, పిల్లి నాగేంద్రబాబు, బెజవాడ కిషోర్, కోటప్రోలు ఆదినారాయణ, పెనుమాల కాంతారావు, బెజవాడ వెంకయ్య, ఈడే మోహన్ ,కరీం, బొర్రా మధు, బొర్రా జైప్రసాద్, పోలగాని వనబాబు, సాంబశివరావు, రఘు, బాలకష్ణ,సూర్యచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పేర్ని పర్యటన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మచిలీపట్నంలో ముంపునకు గురైన లోతట్టు ప్రాంతాల్లో బుధవారం ఎమ్మెల్యే పేర్ని నాని పర్యటించారు. డ్రైవర్స్ కాలనీ, గుమస్తాల కాలనీ, సుందరయ్య నగర్ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన ముంపు సమస్య పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై అధికారులతో చర్చించారు. మరో రెండు రోజులు వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున డ్రైన్ల ద్వారా మురుగు నీరు పారేలా చూడాలనీ అధికారులను ఆదేశించారు.

ముంపు ప్రాంతాలు పరిశీలిస్తున్న పేర్ని నాని

జగనన్న కాలనీల పరిశీలన

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా ప్రకటించి ఆలస్యంగా పనులు ప్రారంభించిన జగనన్న కాలనీలలో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షానికి స్విమ్మింగ్‌పుల్ ను తలపిస్తున్నాయని మాజీ మున్సిపల్ చైర్మన్ బాబా ప్రసాద్ టిడిపి నాయకులు ఎద్దేవా చేశారు. బుధవారం మచిలీపట్నం టిడిపి పార్టీ అధ్యక్షుడు ఇలియాస్ పాష, కార్పొరేటర్లు సమతా కీర్తి దేవరపల్లి అనిత దిద్దకుంట సుధాకర్ అన్నం ఆనంద్, రామగాని రత్నాకర్, గంట సురేష్, బత్తిన నాగరాజు, గోకుల్.శివ, కట్టాదుర్గా, పార్టీ నాయకులతో కలిసి బందరు మండలం కరగ్రహారం లోని జగనన్న కాలనీను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇవి జగనన్న కాలనీలా లేక స్విమ్మింగ్ పూల్సా అని ఎద్దేవా చేశారు. పేద ప్రజలు అంటే ప్రభుత్వానికి అంత చిన్న చూపు ఎందుకని, ఈ గుంతల్లో ఈ చెరువుల్లో పెద ప్రజలు ఎలా ఇల్లు నిర్మించుకోగలరని ప్రశ్నించారు. ఈ గుంతలు పుడ్చుకోవాలంటే వారికి జీవిత కాలం పడుతుం దని, ఇంకా వారి సొంత ఇంటి కల ఎలా నెరవేర్చు కోగలరు అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం ఈ పేద ప్రజల్ని మోసం చేయకుండా వారికి అన్ని విధాలుగా సహాయపడి ఈ ఇళ్ళ నిర్మాణాన్ని పూర్తిచేసి పేదవారికి అందించాలని డిమాండ్ చేశారు

కాల్వలకు మరమ్మతులు చేయకపోవడంతోనే ముంపు

ప్రజాశక్తి-అవనిగడ్డ : జవాబుదారీతనం లేని పాలనతో జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రైతులను నిలువునా ముంచిందని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ విమర్శించారు. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు నియోజకవర్గంలో నీట మునిగిన పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అవనిగడ్డలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ వర్షాకాల ప్రారంభానికి ముందే మురుగు కాలువల మరమ్మత్తులు నిర్వహించడం తోపాటు కట్టల పటిష్టపరిచే చర్యలు తీసుకోకపోవడంతో కొద్దిపాటి వర్షానికి పొలాలు జలమయ్యాయన్నారు. మేజర్ డ్రైయిన్ అయిన గుండేరు మరమ్మత్తులకు నోచుకోకపోవడంతో కట్టలు తెగి వందలాది ఎకరాలు ముంపు బారిన పడ్డాయని, ఏ మురుగు కాలువ చూసిన తూటు కాడ గుర్రపు డెక్క తో నిండి పారుదల లేకపోవడంతో రైతు ఎకరానికి ఐదు ఆరు వేలు ఖర్చు చేసి నాట్లు వేసి తీవ్రంగా నష్టపోయారని బుద్ధ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. జరిగిన నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

పంటపొలాలు నీట మునక

ప్రజాశక్తి ఉయ్యూరు : ఉయ్యూరు మండలం పరిధిలోని గ్రామాల్లో వరినాట్లు వేసిన పొలాలు ముంపు భారిన పడగా కాలువలు పొంగిపొర్లుతున్నాయి. బుధవారం కుండపోత వర్షంతో రహదారులు జలాశయాలను తలపించాయి. మురుగు కాలువలు పొంగిపొర్లాడంతో రోడ్లు మునిగిపోయాయి. పంట పొలాలు ముంపు జగనన్న కాలనీలు నీటితో దర్శనమిస్తున్నాయి. డ్రెయిన్ లకు మరమ్మతులు లేకపోవడం వల్ల పంట పొలాలు నీట మునిగిపోతున్నాయి. ప్రస్తుతం నారు మడులు, వెద జల్లిన పొలాలు, నాట్లు వేసిన చేలు మునిగిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.

రహదారి సౌకర్యం కల్పించాలని నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : తమ గ్రామానికి రహదారిని పునరుద్ధరించాలని మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామ సర్పంచ్ పంద్రాజు లంకమ్మ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం గుంతలు పడ్డ రహదారిపై టిడిపి నాయకులతో కలసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్రయపాలెం గ్రామానికి వెళ్లే రోడ్డు అద్వానంగా ఉండటంతో రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో చేపలను పట్టి నిరసన తెలిపారు. టిడిపి హయాంలో జిల్లా పరిషత్ రోడ్డును ఆర్అండ్‌బి రోడ్డుగా మార్చి రోడ్డును నిర్మించారని, ప్రస్తుత వైసిపి అధికారంలోకి వచ్చిన అనంతరం రోడ్డుపై ఏర్పడ్డ గుంతలలో చారెడు మట్టి కూడా వేసిన సందర్భం లేదన్నారు. గ్రామ ప్రజలకు ఎటువంటి అవసరం వచ్చిన మండల కేంద్రమైన అవనిగడ్డ వెళ్లాల్సి ఉందని నిత్యం గ్రామం నుండి ప్రజలు విద్యార్థులు ప్రయాణం చేస్తుంటారని, అద్వాన స్థితిలో ఉన్న రోడ్డుపై గుంతలలో పడిపోయి నిత్యం ప్రమాదాలకు గురవుతు న్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వ రరావు, మండల పార్టీ అధ్యక్షులు యాసం చిట్టిబాబు, గ్రామ మాజీ సర్పంచులు కొండవీటి మధుసూదన్‌రావు, రేపల్లె వీరరాఘవయ్య, రేపల్లె వాసు, గ్రామ పార్టీ అధ్యక్షులు దాసినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు

చంద్రబాబును విమర్శించే స్థాయి జోగి రమేష్‌కి లేదు : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : జోకర్ రమేష్ కి ఓటమి భయం పట్టుకొందని అందుకే నోటికి హద్దు ఆపులేకుండా మాట్లాడు తున్నారని జిల్లా అధ్యక్షులు, మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, పెడన నియోజకవర్గ ఇంచార్జి కాగిత కష్ణ ప్రసాద్ లువిమర్శించారు. బుధవారం మచిలీపట్టణం పార్లమెంట్ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వారు మాట్లాడారు. గత రెండు రోజుల క్రితం అమరావతి జోన్ -5 ఇళ్ల స్థలాల శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి జోగి రమేష్ టీడీపీ అధినేత నారాచంద్ర బాబు నాయిడు ,నారా లోకేష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. అలాగైనా బాబు గురించి మాట్లాడితే సీటు కన్ఫామ్ చేస్తాడని జోగి రమేష్ ఇలా మాట్లాడుతున్నాడని, అసలు ఒక ప్రభుత్వ కార్యక్రమంలో సభ్యత సంస్కారం లేకుండా మహిళలు కూడా ఉన్నారని లేకుండా ఆలా బూతులు మాట్లాడం సిగ్గు చేటన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి బచ్చుల సుబ్రహ్మణ్యం (బోస్),జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, బొర్రా కాశీ ,లంకె హరి ,మల్లుల కేదారేశ్వర రావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గూడూరు :** మంత్రి జోగి రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలిపిన కాగిత కష్ణ ప్రసాద్‌ను అదుపులోకి తీసుకోవడం హేయమైన చర్య అని, నారా చంద్రబాబు, లోకేష్ దిష్టిబొమ్మలు దగ్ధం చేసిన వారిపై కూడా కేసులు పెట్టాలని గూడూరు పోలీస్ స్టేషన్లో కొల్లు రవీంద్ర, టిడిపి నేతలు నిరసన చేశారు. కొల్లు రవీంద్రతో పాటుగా మాజీ పార్లమెంట్ సభ్యులు కొనకళ్ళ నారాయణరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వర రావు, టిడిపి పామర్రు ఇంఛార్జి వర్ల కుమార్ రాజా, గుడివాడ టీడీపీ నాయకులు వెనిగల్ల రాము. బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గురుమూర్తి, పార్టీ నాయకులు పోలీస్ స్టేషన్లో బైఠాయించి చంద్రబాబు దిష్టిబొమ్మ దగ్ధం చేసిన వారిని అరెస్ట్ చేయాలని నిరసన వ్యక్తం చేశారు. తాలూకా సిఐ ప్రసన్న వీరయ్య గౌడ్‌కు వినతిపత్రం అందజేశారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** మంత్రి జోగి రమేష్ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ జనసేన కార్యకర్తలు బుధవారం నిరసన వ్యక్తం చేయడానికి వెళ్తుండగా పోలీసులు వారిని అరెస్టు చేసిన మచిలీపట్నం తాలూకా పోలీస్ స్టేషన్‌కు తరలించారు. వీరిని మచిలీపట్నం నియోజకవర్గం ఇంచార్జ్ బండి రామకష్ణ పరామర్శించి తక్షణమే వారిని విడుదల చేయాలని కోరారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** అమరావతిలో పేదల ఇళ్ల నిర్మాణానికి శంకు స్థాపన సందర్భంగా గహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేశ్ జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసన తెలిపేందుకు బుధవారం పెడన వెళుతున్న జనసేన వీర మహిళలను గూడురు వద్ద పోలీసులు అడ్డుకుని ఉయ్యూరు పట్టణ స్టేషన్కు తీసుకు వెళ్లారు. జనసేన మహిళా కమిటీ సభ్యులు మల్లెపు విజయలక్ష్మి, రావి సౌజన్య, జనసేన పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేశ్, తోట్లవల్లూరు మండల ఇన్చార్జ్ కష్ణసుమన్, ఉయ్యూరు ఇన్చార్జ్ బొప్పన శివప్రసాద్ పోలీస్ స్టేషన్ ఎదుట ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు.

అభివృద్ధిని అడ్డుకోవడమే టిడిపి విధానమా : కడవకొల్లు

ప్రజాశక్తి-అవనిగడ్డ : అభివద్ధి జపం చేస్తున్న తెలుగుదేశం పార్టీ మరోపక్క అభివృద్ధిని అడ్డుకోవడమే ఆ పార్టీ విధానమా అని కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు జిల్లాల రైతు విభాగం జోనల్ ఇంచార్జ్ విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం పరిశీలకులు కడవకొల్లు నరసింహారావు ప్రశ్నించారు. బుధవారం మోపిదేవి మండలం పరిధిలోని వెంకటాపురం గ్రామ సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తుమ్మ సోములమ్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నరసింహారావు పాల్గొని ప్రసంగించారు. సంక్షేమ పథకాలే తప్ప అభివద్ధి చేయడం లేదని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంపై దుమ్మెత్తి పోస్తున్న ప్రతిపక్ష పార్టీలు గ్రామాలలో జరుగుతున్న అభివద్ధిని అడ్డుకోవడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంకటాపురం గ్రామ పంచాయతీ పరిధిలో గ్రామ సచివాలయ నిర్మాణాన్ని కోర్టుల ద్వారా అడ్డుకున్నారని తెలిపారు. అదేవిధంగా జగనన్న లేఅవుట్ కి గ్రామంలోని అంతర్గత రోడ్ల మరమ్మత్తులకు పంచాయతీ ఆమోదంతో పంచాయతీకి చెందిన చెరువు తవ్వకం పనులను కోర్టుకు వెళ్లి ఆపిన విషయాన్ని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ హయాంలో నీరు చెట్టు పథకం ద్వారా అక్రమంగా చెరువులను తోవించినప్పుడు గుర్తుకు రాని రూల్స్ ఇప్పుడు గుర్తుకు వస్తున్నాయా అంటూ విమర్శించారు. వెంకటాపురంలో జరిగే ప్రతి అభివద్ధి కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీకి చెందిన నేతలు అడ్డుకోవడం పట్ల నరసింహారావు అభ్యంతరం వ్యక్తం చేశారు. గ్రామంలోని ప్రజలకు సేవలందించడానికి ముఖ్యమంత్రి జగన్ ఆదేశాలతో నిర్మిస్తున్న నిర్మాణాలు పూర్తయితే తమ ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందని ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ నేతలు అడ్డదారుల్లో కోర్టులకు వెళ్లి నిలిపి వేస్తున్నారని విమర్శించారు. అనంతరం లబ్ధిదారులకు సర్టిఫికెట్లు అందజేశారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కూరపాటి నవీన్ కుమార్ ఇన్చార్జి ఎంపీడీవో రామలింగేశ్వరరావు, నాగాయ తిప్ప సర్పంచ్ గరికపాటి వెంకటేశ్వరరావు(బుల్లి), గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ కోసూరు శివ నాగమల్లేశ్వరరావు, ఉపసర్పంచ్ కొక్కిలిగడ్డ వరుణ్, గ్రామ ప్రముఖులు తుమ్మరవి, తుమ్మ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ అబ్బూరి నాంచారయ్య పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కడవకొల్లు నరసింహారావు

కృష్ణాలో 1705.0 మిల్లీ మీటర్ల వర్షం

నగటు 68. 2 మిల్లీ మీటర్లు
అత్యధికంగా నందివాడలో 110.6
అత్యల్పంగా కోడూరులో 30.6

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : మంగళవారం నుండి బుధవారం ఉదయం ఎనిమిదిన్నర గంటల వరకు గడిచిన 24 గంటల్లో జిల్లాలో 1705 మిల్లీ మీటర్ల వర్షపాతం నమోదైంది. సగటున 68.2 మిల్లీ మీటర్లుగా ఉంది. అత్యధికంగా నందివాడలో మండలంలో 110. 6 మిల్లీమీటర్లు, అత్యల్పంగా కోడూరులో 30.6 మిల్లీ మీటర్లు నమోదైంది. పెదపారుపూడిలో 106.2 కంకిపాడులో 106, గన్నవరంలో 104.6, గుడివాడలో 90.8, బాపులపాడులో 89.6, గుడ్లవల్లేరులో 87.2, పెడనలో 86.8, మచిలీపట్నంలో 86.2, బంటుమిల్లిలో 78.2, పెనమలూరు 73.4, ఉంగుటూరు 73.4, గూడూరు 73, తోట్లవల్లూరు 67.2, కృత్తివెన్నులో 62, మొవ్వ 48,2, పమిడిముక్కల 47.8, చల్లపల్లి 47.2, నాగాయలంక 45.6, ఘంటసాల 42.4, అవనిగడ్డ 41.6, పామర్రులో 38.4, మోపిదేవిలో 37.2, వుయ్యూరులో 30.8, కోడూరులో 30.6 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదైంది.

మాట్లాడుతున్న డాక్టర్ కొంపల్లి సుందర్

గోరా ఒక సాంఘిక విప్లవకారుడు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : "గోరా ఒక విశిష్ట వ్యక్తిగానే కాకుండా సాంఘిక శక్తిగా మారారని, స్వేచ్ఛకి, సమానత్వానికి, మానవత్వానికి ప్రతీకగా గోరా నిలిచారని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ కొంపల్లి సుందర్ అన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల నాస్తిక కేంద్రంలో 'గోరా ఒక సాంఘిక విప్లవకారుడు' అనే అంశంపై బుధవారం సెమినార్ జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సామాజిక రుగ్మతలని బట్టబయలు చేస్తూ మనిషిలోని బానిస ప్రవృత్తిని తొలగిస్తూ కర్తృత్వ శక్తిని మేల్కొలుపుతూ సాంఘిక అసమానతల మీద, బానిస ప్రవృత్తి మీద జీవితాంతం పోరాడిన సాంఘిక విప్లవకారులు గోరా" అని ఉద్ఘాటించారు. గోరాని అన్ని దృక్కోణాల్లో విశ్లేషిస్తూ మనిషిలోని బానిస ప్రవృత్తిని తొలగిస్తూ, స్వేచ్ఛా ప్రవృత్తిని మేల్కొలుపుతూ సాంఘిక సమానత్వానికి, సామాజిక న్యాయానికి పట్టంకట్టిన సాంఘిక విప్లవకారులు అన్నారు. డాక్టర్ సమరం ఈ సభకు అధ్యక్షత వహించారు. తొలుత నియంత సభికులకు స్వాగతం పలకగా రశ్మి వందన సమర్పణ చేసారు. ఈ సభలో ఇంకా డాక్టర్ మారు, శ్రీహరి సుబ్రమ ణ్యం, శ్రీమోతుకూరి అరుణకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐటిసి పియామా నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఐటీసీ కంపెనీ ఆధ్వర్యంలో చందనంతో కూడిన పియామా సబ్బును మార్కెట్లోకి తీసుకువచ్చినట్లు ఐటిసి లిమిటెడ్ పర్సనల్ కేర్ ప్రొడక్ట్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సమీర్ .ఎస్. తెలిపారు. బుధవారం నగరంలోని ఓ హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో నూతన ఉత్పత్తులను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇటీవలే పిమాయా శాండల్ ఉడ్, ఆయిల్, ప్యాచౌలీ జెల్ బార్లను తీసుకువచ్చినట్లు తెలిపారు. ఫియామా ఉత్పత్తులకు బ్రాండ్ అంబాసిడర్గా హీరోయిన్ రష్మిక ఉందని తెలిపారు. అలాగే వినియోగదారుల కోసం రానున్న కాలంలో మరిన్ని ఉత్పత్తులను తీసుకురానున్నట్లు తెలిపారు.

రైతు కంట నీరు...

- చెరువులుగా మారిన పంట పొలాలు
- కోడూరు మినహా 24 మండలాల్లో పంటలు మునక
- జిల్లాలో 90 వేల ఎకరాల్లో పంటలు మునక
- రైతులకు అదనపు భారం
- గుండెరు డ్రయిన్‌కు గండి
- స్తంభించిన జనజీవనం

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి : వర్ష బీభత్సం రైతులను అతలాకుతలం చేస్తోంది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పంట పొలాలు చెరువులుగా మారాయి. నష్టం రోజు రోజుకు పెరుగుతోంది. కృష్ణాజిల్లాలో కోడూరు మండలం మినహా మిగిలిన 24 మండలాల్లో 90 వేల ఎకరాల విస్తీర్ణంలో పంటలు ముంపుకు గురయ్యాయి. మొత్తం 1.40 లక్షల ఎకరాల్లో వివిధ పద్ధతుల్లో వరి సాగు మొదలెట్టారు. అత్యధికంగా 89, 300 ఎకరాల విస్తీర్ణంలో వరి నీట మునిగింది. మచిలీపట్నం ప్రాంతంలో 600 ఎకరాల్లో వేరుశనగ, గన్నవరం ప్రాంతంలో 70 ఎకరాల్లో పత్తి, ఘంటసాల ప్రాంతంలో 30 ఎకరాల్లో చెరకు పంటలు నీట మునిగాయి. వరి నాట్లు వేసిన పొలాలు, వెద సాగు పొలాలు, నారుమళ్లు మునిగిపోయాయి. రోజుల తరబడి నీరు నిల్వ ఉండటంతో వరి, వేరుశనగ పంటలు కుళ్ళిపోతున్నాయి. పత్తి, చెరకు పంటలు ఎర్రబారి పనికిరాకుండా పోతాయని రైతులు వాపోతున్నారు. ఖరీఫ్ సీజన్ మొదట్లోనే పంటలు దెబ్బతినడంతో రైతులను ఆందోళనకు గురిచేస్తోంది. ఎకరానికి వరి నాట్లుకు రూ. 7 వేలు, వెద వరి సాగుకు రూ. 4 వేలు ఖర్చు చేశారు. పంట మునకతో వీరంతా తిరిగి విత్తుకోవాల్సి వస్తుంది.

గతంలో లేని ప్రాంతాల్లోనూ ముంపు

వర్షాలకు ఎగువ ప్రాంతం నుంచి వస్తున్న నీటితో కాలువలు, డ్రెయిన్లు పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ ఏడాది కనీస నిర్వహణ పనులు సకాలంలో పూర్తి చేయకపోవడంతో కాలువలు, డ్రయిన్లలో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క, నాచు ప్రవాహానికి అడ్డుపడుతోంది. వేగంగా నీరు దిగువకు ప్రవహించకపోవడంతో కాలువలు, డ్రయిన్లలో వర్షాపు నీరు ఎగదన్ని పంట పొలాలను ముంచెత్తుతోంది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఎగువ ప్రాంతాల్లో కంకిపాడు, పెనమలూరు, పెదపారుపూడి, గుడివాడ, గన్నవరం తదితర ప్రాంతాల్లో పంటలు ముంపుకు గురయ్యాయి.

జనజీవనం అస్తవ్యస్తం

వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. వ్యవసాయ పనులకు అవకాశం లేకుండా పోయింది. నిర్మాణ పనులు నిలిచిపోయాయి. ఇసుక రవాణా ఆగింది. డొక్కాడితేగానీ రెక్కాడని వ్యవసాయ కార్మికులు టాపీ, ముఠా వర్కర్లకు రోజువారీ కూలి రాక అవస్థలు పడుతున్నారు. తోపుడు బళ్ళపై టిఫిన్లు, పండ్లు, కూరగాయలు విక్రయించే చిరు వ్యాపారులు (స్ట్రీట్ వెండర్స్) వ్యాపారాలకు అవకాశం లేకుండా పోయింది. మచిలీపట్నం, గుడివాడ, పెడన, ఉయ్యూరు, వైఎస్సార్ తాడిగడప తదితర అర్బన్ ప్రాంతాల్లో చాలా మంది వ్యాపారులు వర్షం కారణంగా తమ వ్యాపార దుకాణాలను తెరవలేదు. ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలకు సెలవులు ప్రకటించారు. పాఠశాలలకు వచ్చి తిరిగి వెళ్ళే క్రమంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. మచిలీపట్నంలో సుందరయ్యనగర్, టెంపుల్ కాలనీ, డ్రైవర్స్ కాలనీ, ఆదర్శనగర్, అరుణోదయ కాలనీ, గుమస్తాల కాలనీల్లో రోడ్లపైకి నీరు చేరింది. ఆయా కాలనీ వాసులు ఇళ్ళ నుంచి పట్టణంలోకి వచ్చి వెళ్ళడానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మచిలీపట్నం, గుడివాడ అర్బన్ ప్రాంతాలతోపాటు బంటుమిల్లి తదితర మండలాల్లో ఏర్పాటు చేసిన జగనన్న లే అవుట్‌లలో భారీగా నీరు చేరింది.

గుండెరు డ్రయిన్‌కు గండి

బలహీన కట్టలకు మరమ్మతులు చేయకపోవడంతో మేజర్ డ్రయిన్ గుండెరుకు గండి పడింది. ఘంటసాల మండలం అచ్చంపాలెం వద్ద 40 మీటర్ల మేర గండి పడింది. దీంతో కొడాలి, అచ్చంపాలెం, మొవ్వ మండలంలోని కొన్ని గ్రామాల్లోని వరి పంట నీట మునిగింది. గుండేరు డ్రయిన్ పమిడిముక్కల, చల్లపల్లి, ఘంటసాల మండలాల్లో 61 కిలోమీటర్లు 600 మీటర్లు మేర విస్తరించింది. ఫతేలంక, మేడూరు, దూళ్ళిపూడిపాలెం, శ్రీరంగపురం, కొడాలి, చిట్టూర్పు, పొలుగులగండి, లంకపల్లి మాజేరు తదితర గ్రామాల మీదుగా ముగునీటిని సముద్రంలోకి పంపుతుంది. సుదీర్ఘకాలంగా కనీస మరమ్మతులు చేయలేదు. ఈ ఏడాది డ్రయిన్‌లో పేరుకుపోయిన తూడు, గుర్రపుడెక్క, నాచు సైతం తొలగించలేదు. ఎగువ నుంచి వచ్చే ప్రవాహంతో దిగువకు వెళుతున్న నీరుతోపాటుగా ఎగువ నుంచి భారీగా గుర్రపుడెక్క, తూడు, నాచు కొట్టుకు వచ్చాయి. చల్లపల్లి మండలం లక్ష్మీపురం, ఘంటసాల మండలం దాలిపర్రు మధ్య జాతీయరహదారిపై ఉన్న పాత వంతెన వద్ద నిలబడి పోయాయి. దీంతో నీరు ఎగువన నిలిచిపోయింది. డ్రయిన్ కట్టలు బలహీనంగా ఉండటంతో అచ్చపాలెం వద్ద 40 మీటర్ల మేర కోత పడింది. కొడాలి, అచ్చంపాలెం, మొవ్వ తదితర ప్రాంతాల్లో రెండు వేల ఎకరాల్లో పంటలు ముంపుకు గురయ్యాయి.

కుటుంబ ప్రేమ కథా చిత్రం 'ఉస్తాద్'

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : విజయవాడ నగరంలో ఉస్తాద్ చిత్ర యూనిట్ సందడి చేసింది. ఆగస్టు 12న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో బందర్‌రోడ్‌లోని ఒక హోటల్లో చిత్ర యూనిట్ విలేకరుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సమావేశంలో హీరో సింహ కోడూరి మాట్లాడుతూ విజయవాడ నగరం నుంచే తమ చిత్రం ప్రమోషన్ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఇందులో భాగంగా కేఎల్ యూనివర్సిటీలో ఉస్తాద్ ట్రైలర్ లాంచ్ ఇక్కడ చెయ్యడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రతీ కాలేజీకి వెళ్లి స్టూడెంట్స్‌తో కలిసి తమ చిత్ర విశేషాలను వారికి వివరిస్తుంటే వారి నుంచి వస్తున్న స్పందన ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కుటుంబ ప్రేమ కథ చిత్రమని ఒక యువకుడు పైలెట్ కావాలనే తన లక్ష్యాన్ని ఏ విధంగా చేరుకున్నాడో తెలిపే కథాంశమే ఈ చిత్రమని ఆయన చెప్పారు. ప్రేమ కథతో పాటు ప్రతి కుటుంబంలో యువకుడికి తల్లిదండ్రుల నుంచి ఎదురయ్యే ఛీత్కారాలు ప్రేమ అభిమానాలు చిత్రంలో పుష్కలంగా ఉన్నాయని ప్రతి ఒక్కరికి తమ చిత్రం కచ్చితంగా నచ్చుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దర్శకుడు ఫణి దీప్ ఈ చిత్రాన్ని చాలా చక్కగా తీశారని ప్రతి సన్నివేశం యువతను ఆలోచింపజేసే విధంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ చిత్రంలో మూడు రకాల పాత్రల్లో నటిస్తున్నారని ప్రతి పాత్ర ప్రేక్షకులకు కచ్చితంగా నచ్చుతుందని పేర్కొన్నారు. హీరోయిన్ కావ్య కళ్యాణరామ్ మాట్లాడుతూ ఆగష్టు 12న సినిమా విడుదల చేస్తున్నారని చెప్పారు. విజయవాడలో సినిమా ట్రైలర్‌ని లాంచ్ చెయ్యడం ఆనందంగా ఉందన్నారు. సినిమా సక్సెస్ మీట్ కూడా విజయవాడలోనే చేసుకుంటామని తెలిపారు. విలేకరుల సమావేశంలో నిర్మాత రాకేష్, నటుడు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

1, 31 తేదీల్లో గిరిప్రదక్షిణ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, విజయవాడ ఆధ్వర్యంలో దేవస్థాన వైదిక కమిటి సూచనల మేరకు ప్రతీ నెల పౌర్ణమి రోజున ఉదయం గం.5.55 నిలకు "ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ" నిర్వహించనున్నారు. శ్రీ శోభకృత్ నామ సంవత్సర పౌర్ణమి ఆగస్టు 1వ తేదీ మంగళవారం మరియు 31వ తేదీ గురువారం "ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ" కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి దర్భముళ్ళ భ్రమరాంబ, పాలకమండలి ఛైర్మన్ కర్నాటి రాంబాబు బుధవారం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయా తేదీలలో ఉదయం 5.55 గంటలకు ప్రారంభమయ్యే ఇంద్రకీలాద్రి గిరిప్రదక్షిణ శ్రీ కామధేను అమ్మవారి ఆలయం (ఘాట్ రోడ్) వద్ద నుండి కుమ్మరిపాలెం, నాలుగు స్తంభాల సెంటర్, సితార, కబేళా, పాల ఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రూ బొమ్మ సెంటర్, బ్రాహ్మణ వీధి గుండా 9.00 గంటలకు గిరిప్రదక్షిణ మహామండపం వద్దకు చేరుకుంటుందని, సుమారు ఏడు కి.మీ కాలినడకన ఇంద్రకీలాద్రి గిరి ప్రదక్షిణ నిర్వహించనున్నట్లు చెప్పారు.

ఉద్యోగాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ప్రముఖ టెలికాం ఆపరేటర్ సంస్థ వి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ ఇన్‌ఛార్జి ఈశ్వర్ కుమార్ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా ఔత్సాహిక, యువత రేపటి కోసం జీవితంలో ముందుకు సాగేందుకు ఉపాధి అవకాశాలు ఎంతో తోడ్పడతాయని అన్నారు. అందులో భాగంగానే ఉద్యోగ శోధనా సంస్థ అప్నా భాగస్వామ్యంతో వి యాప్‌లో ప్రత్యేకంగా వి జాబ్స్ అండ్ ఎడ్యుకేషన్ ప్లాట్‌ఫారమ్‌ను ప్రారంభించినట్లు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం
పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...
మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218
విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణ సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.